
శిశువిహార్ ఐసిడిఎస్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్స్ -హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా నాయకులు నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హైదరాబాద్
శనివారం | జూన్ 08, 2024 | www.navatelangana.com

మున్నూరుకాపు కార్పొరేషన్‌కు రూ.2వేల కోట్లు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

మున్నూరుకాపు కార్పొరేషన్‌కు రూ.2వేల కోట్లు నిధులను మంజూరు చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొండ దేవయ్య నేతృత్వంలో శుక్రవారం మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపుల సమస్యలను, కార్పొరేషన్ కోసం మున్నూరుకాపు సంఘం రూపొందించిన విధి విధానాలను మంత్రికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో, పార్టీ పదవుల్లో తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరారు. జిల్లాల్లో మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాల ఏర్పాటు కోసం కుల సంఘాల భవన నిర్మాణాల కోసం రూ.5కోట్లు నిధులు, రెండు ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

వరద ముంపు ప్రమాదాలపై వాటర్‌బోర్డు అప్రమత్తం

- లోతైన మ్యాన్ హెూల్స్‌కు సెఫ్టీగ్రిల్స్, రెడ్ కలర్
- క్షేత్రస్థాయిలో ఏండీ పర్యటన
- ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాకాలం నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ముంపుతో ఎదురయ్యే ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి వర్షాకాలంలో గ్రేటర్ హైదరాబాద్‌లో వరద నీరు నగరాన్ని అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. గ్రేటర్‌లో ఎక్కువ లోతు(డీప్) కలిగిన మ్యాన్‌హెూల్స్ ఉన్నాయి. ప్రతిసారీ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మ్యాన్‌హెూల్స్ ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కొన్నిసార్లు ప్రజలు మ్యాన్‌హెూల్స్‌లో పడి ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు జలమండలి అధికారులు ముందస్తుగా చర్యలపై ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించారు. రోడ్లపై పెద్దఎత్తున వరద నీరు ప్రవహించే ప్రాంతాల్లో మూతలు లేని మ్యాన్‌హెూల్స్, ధ్వంసమైన మ్యాన్‌హెూల్స్‌ను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న జలమండలి ఏండీ సుదర్శన్ రెడ్డి సిబ్బందిని, అధికారులను అలర్ట్ చేశారు.

ప్రమాదాల నివారణే ధ్యేయంగా..

గ్రేటర్ పరిధిలో ప్రధాన కూడళ్లు, కాలనీల్లో లోతైన మ్యాన్‌హెూల్స్‌న్నాయి. ముఖ్యంగా ప్రధాన రోడ్లపై దాదాపు 20అడుగుల లోతైన ట్రంక్ మెయిన్ లైన్లున్నాయి. మొత్తంగా



5వేల వరకు ట్రంక్ మెయిన్‌టెన్లు ఉండగా, మరో 25వేల వరకు మ్యాన్‌హెూళ్లున్నాయి. వీటిల్లో చాలాచోట్ల మ్యాన్‌హెూల్స్ ఎగుడు దిగుడుగా ఉన్నాయి. మ్యాన్ హెూల్స్‌ను రోడ్డుకు సమాంతరంగా నిర్మించడానికి జలమండలి మరమ్మతు పనులను చేపట్టింది. డీప్‌గావున్న మ్యాన్‌హెూల్స్‌ను గుర్తించి ఇనుప జాలీలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు మూతలపై ఎరుపు రంగును వేస్తున్నారు.

ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధం

గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడే అవకాశ



మున్న నేపథ్యంలో జలమండలి అలర్ట్ అయింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా వర్షం పడేసమయంలో మ్యాన్ హెూల్స్ పొంగి కాలనీలు, ప్రధాన కూడళ్లు, రోడ్లు వరద నీటితో నిండిపోతున్నాయి. దాంతో పాదాచారులు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో డ్రయినేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా వెంటనే పరిష్కరించేందుకు వాటర్‌బోర్డు 'ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్'ను సిద్ధం చేసింది. ఎక్కడైనా మ్యాన్స్‌హెూల్స్ పొంగిపొర్లితే చాటరింగ్ మోటార్లతో మురుగు నీటిని తోడేస్తారు. ఒక్కో డివిజన్‌కు ఐదుగురిని కేటాయించారు.

సమస్యలుంటే ఫోన్ కొట్టండి

ముఖ్యంగా మ్యాన్స్‌హెూల్స్‌పై మూతలు, గ్రిల్స్ లేక పోవడంతో మ్యాన్‌హెూల్స్‌లో పడిపోయి కొట్టుకుపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. మరికొన్ని సంఘటనలో పలువురు గాయాలపాలైన కేసులున్నాయి. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఈ సారీ జలమండలి అధికారులు అన్ని చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో నగరంలోని కొన్ని మ్యాన్‌హెూల్స్‌ను క్లీన్ చేయడంతోపాటు, పూడికలు తీస్తున్నారు. ఎక్కడైనా మ్యాన్‌హెూల్స్ మూతలు ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్టు గమనించినా, ఓవర్ ఫ్లో అవుతున్నా, ఇతర సమస్యలు, ఫిర్యాదులుంటే వాటర్‌బోర్డు కస్టమర్ కేర్ నెంబర్ 155313కి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

క్షేత్రస్థాయిలో ఏండీ పర్యటన

వర్షాకాల ప్రణాళికకు సన్నద్ధం కావాలని ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. అందుకు తగ్గట్లుగా అధికారులు అప్రమత్తం కావాలన్నారు. అనుకున్నదాని కంటే ముందే రుతుపవనాలు వచ్చే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఏండీ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి భద్రత సామగ్రి, రెయిన్ కోట్స్ సరిపడా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఎయిర్ టెక్ యంత్రాలు, సిల్ట్ కార్ట్ వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షాకాంలో ఎదురయ్యే అన్ని పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

బండ్లగూడ 11 మండల డీప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా దశరథ్



నవతెలంగాణ-ధూల్‌పేట్

హైదరాబాద్ జిల్లాలోని బండ్లగూడ 11 మండల డీప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా దశరథ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో బండ్లగూడ 11 డీప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా చేసిన జహనాబ్ సుల్తానా నుండి శుక్రవారం చార్జ్ తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డి.గిరివర్ధన్, టీఎస్‌టీయు నగర్ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్ ఖాన్, ఎం.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ మోహిన్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్.యు.పిపి) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్.ఎస్.విజయ భాస్కర్, జి.టీ.ఏ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.నరసింహ, నాయకులు మతీన్,అసద్ అలీ, అరుణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా దశరథ్ ప్రమాణ స్వీకారం చేయగానే హైదరాబాద్ జిల్లా డి.ఈ.ఓ. రోహిణి, ఆర్ జె.డి.విజయలక్ష్మిని ఇతర విద్యా ఉన్నతాధికారులను కలిశారు. బాధ్యతలను నిర్వచించుటలో తమ వంతు కర్తవ్యం గా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆషాడ మాసం బోనాలను పురస్కరించుకొని సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట



భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాలను పురస్కరించుకొని నేడు శనివారం ఆషాడ మాసం సర్వసభ్య సమావేశం మిరాలం మండీలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో సాయంత్రం ఏడు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి దేవాలయంలో ఉత్సవ కమిటీ చైర్మెన్ గాజుల అంజయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న బోనాల పండుగ సందర్భంగా ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీలో ఉన్నటువంటి అన్ని దేవాలయాల కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొని తమ పరిసరాలలో ఉన్నటువంటి డ్రయినేజీ, విద్యుత్ శక్తి మొదలగు సమస్యలు ఏమైనా ఉంటే జోనల్ కమిషనర్‌కు ఒక వినతిపత్రం అందజేసి సమస్యల పరిష్కారాన్ని తొంద రగా చేయాలని సమావేశానికి వచ్చినటువంటి సంబంధిత జలమండలి విద్యుత్ అధికారులతో పరిష్కార మార్గానికి అనుగుణంగా సహకరించి పాల్గొనాలని తెలియజేశారు.

సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-అంబర్‌పేట

నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గల సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విమలా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు పూర్తి చేసిన ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈనెల 19వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్స్ ను అందజేయడం జరుగుతుందన్నారు. వివరాలకు సెల్: 7893141797, వెబ్‌సైట్: www.nacsindia.org లను సంప్రదించాలన్నారు.

మంత్రి రాజనర్సింహను కలిసిన ఉస్మానియా అవుట్‌సోర్సింగ్ సిబ్బంది



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉస్మానియా ఆస్పత్రి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్‌టీయుసీ 3194 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా ఆసుపత్రిలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఎంఎన్‌ఓలు, ఎఫ్ఎన్‌ఓలుగా, పేషెంట్ కేర్‌లో పనిచేస్తున్న కార్మికులను అకారణంగా శానిటేషన్ కార్మికులుగా పనిచేయమని కోరుతున్నారని దీంతో వారు మానసిక వేదనకు గురవుతున్నారని మంత్రికి విన్నవించారు. ప్రస్తుతం వారు పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ విధానంలోనే వారిని కొనసాగించాలని కోరారు. దీనికి ఆరోగ్య శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి, కృష్ణ, వినోద్, సంగీత, సాయిలత, రేవతి రేణుక, షరాఫత్ అలీ, తదితరులున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న భవనాలను కూల్చి వేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



నవతెలంగాణ-మెహిదీపట్నం

శిఖలావస్థకు చేరుకున్న బోనాలను ఖైరతాబాద్ జోన్ సర్కిల్ 13 టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీలు విజయ శ్రీ, ధనేశ్వర్ సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్,, న్యాక్ ఇంజనీర్ భరత్ ఆధ్వర్యంలో గోల్కొండ, జియాగూడ తదితర ప్రాంతాలలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలను కూల్చివేసినారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో శిథిలావస్థకు చేరిన భవనాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. తమ దగ్గరలో శిథిలావస్థకు చేరిన భవనాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ నాయకులందరూ ఐక్యతతో కలిసి పని చేయాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తేజగౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకులందరూ ఐక్యతతో కలిసి పని చేయాలని ఐక్యతతో పని చేసి ఉంటే సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగిరేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తేజగౌడ్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తేజగౌడ్ మాట్లాడు తూ... సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కిషన్‌రెడ్డి కేవలం 49 వేల 944 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొద్దిగా కష్టపడి ఉండి ఉంటే దానం నాగేందర్ గెలిచేవారన్నారు. ముఖ్యంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో కొందరు నాయకులు తూ తూ మంత్రంగా పని చేశారని, ఆ విషయంలో తాను బాధపడుతున్నట్లు తేజగౌడ్ తెలిపారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్ కుమార్ యాదవ్ ముషీరాబాద్‌లో పోటీ చేసిన సమయంలో కూడా కొందరు సీనియర్ నాయకులు సరిగ్గా పని చేయలేదన్నారు. ఐక్యతతో ఉండి కలిసి పని చేసి ఉంటే అంజన్ కుమార్ యాదవ్ గెలిచి రాష్ట్ర క్యాబినెట్‌లో హెూంమంత్రిగా ఉండేవారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాబోయే రోజుల్లో తెలంగాణ ఉద్యమకారులకు, పార్టీ కోసం పని చేసిన సీనియర్లకు సముచితస్థానం కల్పిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రమేష్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల జీతాలు పూర్తిస్థాయిలో చెల్లించాలి

- జీతాల నుంచి కట్ అయిన డబ్బులను వెంటనే ఇవ్వాలి
- జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ అండ్ మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు జే. వెంకటేష్

నవతెలంగాణ-ముషీరాబాద్

మున్సిపల్ కార్మికుల జీతాలు పూర్తిస్థాయిలో చెల్లించాలని జీతాల నుంచి కట్ అయిన డబ్బులను వెంటనే ఇవ్వాలని జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ అండ్ మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు జే. వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ముషీరాబాద్ సీఐటీయు నగర కార్యాలయంలో జీహెచ్ఎంసీ హైదరాబాద్ సెంట్రల్ సిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ అండ్ మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు జే.వెంకటేష్ హాజరై ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెల జీతం కట్ అయి వస్తుందని రూ.15వేలు రావాల్సిన టువంటి జీవితం 8వేలు, 9 వేలు వస్తుందన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే కట్ అయినటు



వంటి కార్మికుల వేతనాన్ని వారి ఖాతాలో వేయాలని విజ్ఞప్తి చేశారు. ధరలకు అనుకూలంగా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు రూ. 26,000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటానికి సీఐటీయు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పైన వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగర ఉపాధ్యక్షులు సి.మల్లేష్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ స్వీపింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో నగరవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శిగా మల్లేష్ , అధ్యక్షులుగా జహంగీర్, నాయకులుగా లక్ష్మణ్, వెంకటేష్, యాదమ్మ, సైదమ్మ, ప్రమీల, రాణి, నరసింహ, శంకర్, నాగేష్, అనిల్ ని ఎన్నుకున్నారు.

బడీడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలి

నవతెలంగాణ-ధూల్‌పేట్

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అఫ్జల్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజాకుమారి అన్నారు. బహదూర్ పుర మండలంలో పురానాపూల్ ఎస్వీ నగర్‌లోని అఫ్జల్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్.ఎస్.విజయ భాస్కర్, శ్రీనివాస్, అశ్విని తదితరులతో కలిసి ఆమె శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్‌లో ఆంగ్ల మాధ్యమంలో (ఇంగ్లీష్ మీడియంలో) పాఠాలను బోధించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 6 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనిలోనే భాగంగా బ్యానర్లతో ర్యాలీ, కరపత్రాలు పంచడం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా



పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం పెట్టా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, డిజిటల్ బోధన, ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో బోధిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

అంతర్గత రోడ్లపై పేరుకుపోతున్న చెత్త

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రధాన రోడ్లపై డస్ట్ బిన్లను జీహెచ్ఎంసీ తొలగించింది. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడచెత్త వేయవద్దని ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. ఇంటింటికి వచ్చే చెత్త రిక్షాలకు, చెత్త సేకరణ వాహనాలకు ఇంట్లోని తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని రెండు వేరువేరు డబ్బాలను ఇంటింటికి పంపిణీ చేసింది. పరిసరాలను అపరిశుభ్రం చేస్తే రూ. 1000నుంచి రూ.5వేల వరకు జరిమానా చేస్తామని అక్కడక్కడ ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేసింది. అయినా ప్రజల్లో మాత్రం మార్పు రావడం లేదని, ప్రజల్లో మార్పు రానంత వరకు ఎన్ని కోట్లు ఖర్చు చేసినా, చెత్త సేకరణకు ఎన్ని వాహనాలు ఏర్పాటు చేసినా చెత్తను రోడ్లపైనే వేయ డం కొంత మంది ప్రజలు అలవాటు చేసుకుంటున్నారని తెలిపారు. కొంత మంది చేస్తున్న తప్పిదాల వల్ల ఆ ప్రాంత ప్రజలందరూ ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు ఇంటి పక్కన ఉన్న రోడ్లపై చెత్తవేయడం అలవాటు చేసుకున్నారు. కాలనీల్లో, బస్తీల్లో రోడ్లు చెత్తకుప్పలతో నిండిపోయి ఉంటున్నాయి. తమ దృష్టికి వస్తే తప్ప అక్కడ చెత్తకుప్ప పేరుకుపోయి ఉన్న సంగతి తెలియడం లేదని జీహెచ్ఎంసీ సిబ్బంది అంటున్నారు. దీంతో రోజుల తరబడి చెత్తను తొలగించక పోవడంతో దోమలు, ఈగలు పెరిగిపోయి ఆ ప్రాంత ప్రజలందరూ ఇబ్బందులకు గురవుతున్నారని అంటున్నారు. వర్షాలు ప్రారంభమవడంతో చెత్త మరింత పేరుకుపోయి ప్రజలు రోగాల భారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. రోడ్లపై చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలు మారాల్సిన అవసరం ఉందని జీహెచ్ఎంసీ సిబ్బంది కోరుతున్నారు.

హైదరాబాదులో ఇండియా ఆర్ట్ ఫెస్టివల్

- ప్రారంభించిన మంత్రి జూపల్లి

నవతెలంగాణ-మెహిదీపట్నం



కళా ప్రియులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. హైదరాబాదులోని పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 68 దగ్గరలోని కింగ్స్ కోహినూర్ క్రౌన్ కన్వెన్షన్ హాల్‌లో ఎంతో ఆడంబరంగా ప్రారంభమైన ఈ ఫెస్టివల్ మూడు రోజుల పాటు కొనసాగి జూన్ 9న ముగుస్తుంది. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ ఫెస్టివల్ కొనసాగుతుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఆర్ట్ ఫెస్టివల్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ డైరెక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ ఇప్పటివరకు తాము న్యూఢిల్లీ, బెంగళూరు, ముంబై తదితర నగరాలలో 25 ఫెస్టివల్‌లను విజయవంతంగా నిర్వహించామని హైదరాబాదులో నిర్వహించడం ఇదే మొదటి సారి అన్నారు. ఈ ప్రదర్శనలో గ్యాలరీ ఎగ్జిబిట్లు, ఇండిపెండెంట్ కళాకారుల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో జోగిని చౌదరి, మను పరేక్, కిషన్ ఖన్నా, శక్తి బర్మన్, సీమ కోహ్లీ లాంటి ప్రత్యేక కళాకారుల యొక్క కళాఖండాలు ప్రదర్శనలో ఉంటాయని చెప్పారు. విభిన్నమైన కళాఖండాలను కళా ప్రియులకు అందించడానికి, వాటికి మార్కెట్ కల్పించడానికి ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫెస్టివల్‌లో కళాఖండాల ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఫ్యూజన్ షో లు, సంగీత కచేరీలు, లైవ్ పెయింటింగ్ ప్రదర్శనలు ఉంటాయని ఆయన వివరించారు. భారతదేశ గొప్ప కళాత్మక వారసత్వాన్ని అన్వేషించే చలనచిత్రం 'ది ఎటర్నల్ కాన్వాస్-12000 ఇయర్స్ జర్నీ త్రు ఇండియన్ ఆర్ట్" చలనచిత్రం ఈ ఈవెంట్ లో ప్రదర్శించ బడుతుందని ఆయన పేర్కొన్నారు. కళాభిమానులు ఈ ప్రత్యేకమైన సంస్కృతిక కార్యక్రమాన్ని దర్శించేందుకు బుక్ మై షోలో టికెట్స్ ఒక్క టికెట్ 299 రూపాయల చొప్పున అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.

బీసీలు, బహుజనులు సొంత రాజకీయ శక్తిగా ఎదగాలి

- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీలు బహుజన సొంత రాజకీయ శక్తిగా ఎదిగితే తప్ప విముక్తి ఉండదని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. బీసీలు బడుగుల స్వయం రాజ్యాధికార భావవ్యాప్తి సమయత్తకు ఈ నెల 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సాధారణ సర్వసభ్య కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశానికి ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.. కేంద్ర నూతన ప్రభుత్వ ఏర్పాటులో తమ ప్రధాన ఎజెండాగా బీసీ కులగణన అని ప్రకటించినందుకు జేడీయు (నితిశ్) రామ్ విల్యాస్ పాశ్వాన్ పార్టీని ఆయన అభినందించారు. ఎన్డీఏ ప్రధాన భాగస్వామిగా ఏర్పడిన టీడీపీ కూడా ఈ ఎజెండాకు మద్దతు ఇచ్చి విజయానందించిన బీసీలకు సహకరించవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఈ ఎన్నికలలో బీసీ కుల జన గణన ప్రధాన ఎజెండాగా కేంద్ర రాష్ట్రాలలో అనూహ్య ఉన్నత ఫలితాలు పొందినందున రాష్ట్రంలో సంపూర్ణ కుల జనగణన, ఆ దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా వచ్చిన గణాంకాలను తక్షణమే ప్రచురించి కొత్త సవరణలకు అందుబాటులోకి తీసుకురావాలని



సూచించారు. మారిన రాజకీయ పరిస్థితులలో చంద్రబాబు కేంద్ర రాజకీయాలలో కీలక బిందువైన సందర్భంలో ఈ రాష్ట్రంలో అన్ని పార్టీల అధ్యక్షులు పోటా పోటీగా ఆయనకు 'ఖుషామత్ లేదా వీర విధేయతలు" ప్రకటిస్తున్న పరిస్థితులలో రాష్ట్ర భవిష్యత్తుపై ఆయన తన తీవ్ర మనోవేదనను తెలిపారు. చంద్రబాబు, వైయస్‌లు కీలక పాత్ర పోషించిన ప్రతి సందర్భంలో తెలంగాణ అస్తిత్వం, స్వయం శక్తులు కోల్పోయిన సంఘటనలు ఆయన ఉదాహరించారు. ఈ రాష్ట్రంలో ఐటీ ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిస్తున్న తరుణంలో, రాష్ట్ర బడ్జెట్‌లో 25%, ఆర్థిక అభివృద్ధి రేటులో 75% ఐటీ రంగందే అయిన పరిస్థితులలో పొంచి ఉన్న ప్రమాదాన్ని అన్ని రాజకీయ సామాజికశక్తులు గమనంలో తీసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. దొరలు, పటేళ్లు, పట్వారీలు అధికారంలో ఉన్నంతకాలం ఈ ప్రమాదాలు బానిస బతుకులు అనివార్యం అవుతున్న ఈ సమయంలో బీసీలు బహుజనులు సొంత రాజకీయ శక్తిగా ఎదిగితే తప్ప విముక్తి ఉండదనే విషయాన్ని గ్రామస్థాయి వరకు తీసుకొని పోయే విధంగా కార్యచరణ రూపొందించడానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మెన్ గోరిగె మల్లేశ్ యాదవ్, నీల వెంకటేష్, పి.సుధాకర్, రాజ్ కుమార్, వేముల రామకృష్ణ, అనంతయ్య, మధుసూదన్‌రావు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పొంచివున్న ప్రమాదం ..



నవతెలంగాణ-బంజారాహిల్స్

చూసి నడవండి పొంచివున్న ప్రమాదం.. రహదారుల్లో అకాల వర్షాలకు భారీగా గుంతలు పడి కొన్ని సందర్భాల్లో కొందరు ప్రాణాలు కూడా కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. జీహెచ్ఎంసీ కొన్ని సందర్భాల్లో చేతులెత్తేసిన ట్రాఫిక్ పోలీసులు వాహన చోదకులు సజావుగా వెళ్లడానికి మార్గాలు చూపుతున్న దృశ్యాలు చూస్తూనే ఉన్నాం. జీహెచ్ఎంసీ వాటర్ బోర్డు సమన్వయ లోపం వలన రహదారులపై పలుమార్లు ఇటువంటి గుంతలు పడ్డ మరమ్మత్తులు చేపట్టడానికి వారాల పాటు సమయం తీసుకోవడం వలన అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ ప్రధాన రహదారిపై ఈ భారీ గుంత ప్రమాదకరంగా ఏర్పడింది.

అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

- బాబా ఫసియుద్దీన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని నగర మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా బాబా ఫసియుద్దీన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తన అభిమానులు రక్తదానం చేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో సుమారుగా 100 మంది పైగా యువకులు అభిమానులు పాల్గొన్నారు.

డివిజన్‌లో డ్రయినేజీ, మంచినీరు సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డినగర్‌లో డ్రయినేజీ, మంచినీరు సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రామ్ రెడ్డి నగర్‌లో స్థానిక సమస్యలపై జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో డ్రయినేజీ సమస్య, మంచినీరు డ్రయినేజీ నీరులో కలవడం జరుగుతుంది వెంటనే ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ఆఫీసర్లు త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి నగర్ జీహెచ్ఎంసీ ఏఈ సాయికిరణ్ శానిటేషన్ డిపార్ట్మెంట్ చందన హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ రవీందర్, కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, బత్తుల నాగరాజు యాదవ్, పెంటవెల్లి వెంకన్న, ఇరుపాటి లక్ష్మణ్, అనేం అశోక్ కుమార్, పుట్ట కృష్ణ, సింగ జోగి మల్లేష్ స్థానికులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో మెడికల్ క్యాంపు



నవతెలంగాణ, ఓయూ

అడ్డగుట్టలో మెడికల్ క్యాంపును లేబర్ కార్డు ఉన్న వాళ్ళకు లేబర్ ఆఫీస్ తరపున వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం అడ్డగుట్ట ఐద్వా ఆఫీసులో వైద్య పరీక్షలు నిర్వహించి 65 మందికి మెడిసిన్స్ అందజేశారు. వచ్చేవారం కూడా కార్డులు ఉన్న వాళ్లందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తామన్నారు. అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కార్డులు లేని వాళు వెంటనే కార్డులు చేయించుకోవాలన్నారు. పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీపీ, షుగర్, థైరాయిడ్‌తో పాటుగా కంప్లీట్ బ్లిక్ పిక్చర్, యూరినల్ ప్రాబ్లమ్స్, విటమిన్ లోపం అన్ని కూడా ఈ వైద్య పరీక్షల ద్వారా తెలిసి మెడిసిన్స్ ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు జరిగే మెడికల్ క్యాంపులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ మెడికల్ సిబ్బంది విజయ్ రాజు, స్టాఫ్ నర్స్ అనుపమ, అంజమ్మ, ఫాతిమా, స్వరూప, అజయ్ బాబు,కే ఎన్ రాజన్న డి.యాదగిరి పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్స్ నేరవేర్చాలి



నవతెలంగాణ-ఓయూ

తమ న్యాయమైన డిమాండ్స్ నేరవేర్చాలని త్వరలోనే నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఓయూ కాంట్రాక్టు ఉద్యోగులు తెలిపారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల అత్యవసర సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రావాల్సిన ఈపీఎఫ్ బకాయిలను కోర్టు ఇవ్వాలని ఆర్డర్ ఇచ్చినా కానీ ఓయూ అధికారులు ఇంతవరకు ఇవ్వకపోవడంపై ఉద్యోగులతో సుదీర్ఘంగా చర్చించి త్వరలోనే నిరసన కార్యక్రమంలో భాగంగా మహార్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ సూర్యచందర్, వైస్ చైర్మన్ ఎడ్ల అంజయ్య, అధ్యక్షుడు కట్టా వెంకటేష్, జనరల్ సెక్రెటరీ అరుణ్ కుమార్, తక్కళ్ళ చేతన్,వైస్ ప్రెసిడెంట్ కట్కూరి శ్రీకాంత్, తక్కళ్ళ అభిలాష్ ,యారాల రాజేష్, మన్మోహన్ ,కన్వీనర్ డాక్టర్.కె.వీరేశం, కో కన్వీనర్ చేర్యాల శ్రీనివాస్, జంగయ్య, సీతయ్య, మల్లికార్జున్, ఫిరోజ్, మల్లేష్, అంబరాణి, పుష్ప, సుజాత, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-అంబర్‌పేట

ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ పి. రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బర్కత్‌పురలోని రుక్కుస్ యెల్లు ఆర్కెడ్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న డి.రమా కుమారుడు డి.ప్రకాష్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పనికి వెళ్ళుతున్నానని చెప్పి ఇంట్లో నుంచి ఈ నెల 5న ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో తల్లి రమా కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ-ధూల్‌పేట్



యువతి అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ జిన్సి చౌరాహి, బస్తీ దవాఖాన ప్రాంతానికి చెందిన నర్సింగ్ కుమావత్ కూతురు పూనం కుమావత్ ఇంట్లోనే ఉంటుంది. వీరు రాజస్తాన్ ప్రాంతానికి చెందిన వారు ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఈ నెల 7న సాయంత్రం ఇంట్లో నుండి బయటకు వెళ్లి ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు స్థానికంగా రక్త సంబంధికులు, బంధు మిత్రులతో వాకాబు చేశారు. ఎంతకీ ఫలితం లేకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నీట్ మెడికల్ ఎంట్రెన్స్‌లో ఆరోపణలపై నిగ్గు తేల్చాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

వైద్య కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షల్లో కాపీయింగ్ జరిగిన ట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీయుఎంఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో చేరేందుకు గత నెల 5న జరిగిన నీట్ ఎంట్రెన్స్‌లో అక్కడక్కడ కాపీయింగ్ జరిగిందన్న అనుమానాలు వస్తున్నాయని గత సంవత్సరం 720 మార్కులకు 720 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధిస్తే ఈసారి 67 మంది విద్యార్థులకు వందకు 100% మార్కులు రావడం పట్ల విద్యాలయ విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వీటిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నిజమని తేలితే నింది తులను కఠినంగా శిక్షించాలని జాజుల డిమాండ్ చేశారు.

ఓయూ హాస్టల్స్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలి

- రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయు ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ హాస్టల్లో 1992 నుండి పనిచేస్తున్న హాస్టల్ అండ్ మెసేజ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలన్నారు. అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఐఎఫ్‌టీయు అనుబంధ ప్రోగ్రెసివ్ కాంట్రాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ హాస్టల్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. యూనివర్సిటీలో కనీస వేతనాలు అమలవుతున్నప్పటికీ వీడీఏ అమలు చేయకపోవడం అన్యాయమని, క్యాజువల్ లీవ్ లేకపోవడం ఈపీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించినప్పటికీ, అనేక అవకతవకల వల్ల వాటిని వినియోగించుకోలేకపోతున్నారన్నారు. దాదాపుగా 375 మంది ఉద్యోగుల్లో సగం మందికి మాత్రమే ఈఎస్ఐ కార్డులు ఇచ్చినప్పటికీ వాటిని ఆస్పత్రిల్లో చూయించి ట్రీట్మెంట్ కోసం అడిగితే వీటికి కాంట్రాక్టర్లు డబ్బు కట్టలేదని ఉద్యోగులకు జవాబు చెపుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరన్నరకు పైగా పని చేస్తున్న కాంట్రాక్టర్లు నేటీ వరకు హాస్టల్ ఉద్యోగులకు ఈఎస్ఐ కార్డులను, పీఎఫ్‌ను సరిగా అమలు చేయలేకపోయారని ఇలాంటి వారి పైన యూనివర్సిటీ ఎందుకు చర్య తీసుకోలేదన్నారు. కాంట్రాక్టర్లను ఎందుకు రద్దు చేయలేదని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ సౌకర్యాన్ని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొన్నది గత మూడు సంవత్సరాల నుండి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నేడు వస్తున్న వేతనాలు ఉద్యోగులకు సరిపోవటం లేదని యూనివర్సిటీ, రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను పెంచాలని గతంలో ప్రతి సంవత్సరం రూ. 1500ల చొప్పున వేతనం పెరిగేది. కానీ మూడు సంవత్సరాల నుంచి ఆ పెంచేదాన్ని నిలిపివేసిందన్నారు. సంవత్సరానికి రూ.1500లను హాస్టల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరి తో పాటు యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా చెల్లింపును పునరుద్ధరించాల న్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం వేరియబుల్ డియర్ నెస్ అలవెన్స్‌తో పాటు నేడున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయు డిమాండ్ చేస్తుందన్నారు. యూనివర్సిటీ ఐడెంటి కార్డులు ఇవ్వాలని యూనివర్సిటీ హాస్టల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిమాండ్లన్నింటినీ ప్రోగ్రెసివ్ కాంట్రాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూ నియన్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు ఎస్ .ఎల్. పద్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ బ్రాంచ్ నాయకులు శంకర్, లక్ష్మి, శివ, వెంకటేష్, విజయ, సుజాత, వనజ, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా బాబా బాబా ఫసియుద్దీన్ పుట్టినరోజు వేడుకలు





బస్తీలో కేక్ కటింగ్, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్, మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్ జన్మదినం వేడుకలను బోరబండలోని ఎస్ఆర్ఆర్ పురం సైట్ -1 వద్ద కేక్ కట్ చేయించిన టీం బాబాన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎతున్న పాల్గొన్నారు. అనంతరం ఫసియుద్దిన్‌ను భారీ పూలమాలలతో, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల మనిషి, బడుగు బలహీన వర్గాల, పేద, బీద వర్గాల ఆశాజ్యోతి, బోరబండ కార్పొరేటర్ నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ జన్మదినం సందర్భంగా, బోరబండ డివిజన్‌లోని సైట్ వన్ కాలనీ నుండి వీకర్ సెక్షన్ వరకు ఉన్న అన్ని బస్తీలలో ,తన అభిమాన వర్గం, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరూ తన అభిమానంతో ప్రతి బస్తీల్లో కేక్ కటింగ్‌లు, పూజా కార్యక్రమా లు, అర్చన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి మా బోరబండ అభివృద్ధి ప్రదాత బాబా ఫసియుద్దిన్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

కోదండరామ్‌ను కలిసిన ఓయూ ఉద్యోగులు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాన విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగుల సంఘము (టీయుఎన్‌టీఈఏ) అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘాల నాయకులు గౌరవ ఆచార్యులు కోదండ రామ్ ని శుక్రవారం తార్నాక నివాసంలో కలిసి ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను ఓపీఎస్, సీపీఎస్, ఆరోగ్య కార్డులు, పాలక మండలిలో నాన్ టీచింగ్ ఉద్యోగులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఖాళీగా ఉన్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, టైం స్కేల్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ముఖ్యమంత్రితో చర్చించడానికి చొరవ చూపాలని, సమయాన్ని ఇప్పించాలని, ముఖ్యమంత్రిని ఓయూకు తీసుకొని రావాలని అందుకోసం ఉద్యోగుల తరపున మీరు అపాయింట్మెంట్ తీసుకోవాలని కోరారు. అందుకు కోదండరామ్ స్పందిస్తూ తప్పకుండా సీఎంని ఓయూకి తీసుకొని రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఓయూ ఎన్‌జీఓఎస్ అధ్యక్షుడు బియ్యని జ్ఞానేశ్వర్, నాగరాజు, భీమయ్య,శంకర్ నాయక్, అశోక్, విజయ్, అక్బర్ బైగ్, భూమ్ రావు, రాజేశ్వర్ రావు, యూసుఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ నిర్ణయాలే పార్టీని ముంచాయి



- కాంగ్రెస్ పార్టీ నాయకులు మోత్కుపల్లి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ నిర్ణయాలే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీని ముంచాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మోత్కుపల్లి నరసింహులు విమర్శించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోత్కుపల్లి సీఎం రేవంత్ వ్యవహారంపై తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ అసమర్థ నిర్ణయాల కారణంగా 8 స్థానాలు బీజేపీ కైవసం చేసుకుందని విమర్శించారు. ఈసారి ప్రధాని కావాల్సిన రాహుల్ గాంధీ ప్రధాని కాలేకపోయారన్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీజేపీకు మళ్లిందని సిగ్గుగా చెప్పడం హాస్యస్పదమన్నారు. మాదిగ సామాజిక వర్గా న్ని రేవంత్ దూరం చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో కీలక సామాజిక వర్గాన్ని దూరం పెట్టడమే కాక కేవలం ఒకే సామాజిక వర్గానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లోనే ఉంటానని కాంగ్రెస్‌ను కాపాడుకునేం దుకు ఇలానే మాట్లాడుతానని స్పష్టం చేశారు. 30 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనను ఆరు గంటల పాటు అపాయింట్మెంట్ ఇవ్వకుండా అవమానించారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ముకుంద రెడ్డి, ఎస్పీ ప్రసాద్, సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

'ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డేగల సతీష్ బాబు'

- సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులు డా.అంబటి కృష్ణమూర్తి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి సమస్యల పరిష్కరానికి యువ ఐఎన్‌టీయుసీ నేతలు కృషి చేయాలని ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులు డా.అంబటి కృష్ణమూర్తి కోరారు. హైదరాబాద్, బషీర్ బాగ్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డేగల సతీష్ బాబును డా.అంబటి కృష్ణమూర్తి నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికులకు సరైన జీవన వేతనంతో స్థిరమైన ఆర్థిక వృద్ధి, వృత్తిపరమైన ఆరోగ్య భద్రత, సురక్షితమైన ఉపాధి, అందరికీ సార్వత్రిక సామాజిక రక్షణ వంటి సమస్యలపై ఐఎన్‌టీయుసీ అనేక విజయవంతమైన పోరాటాలు చేసి కార్మికుల హక్కుల రక్షణకు పాటు పడుతుందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం చేసిన డా. అం బటి కృష్ణమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తన భుజాలపై వేసిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టీయుసీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయ డం కోసం అహర్నిశలు పని చేస్తానని డేగల సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జాతీయ కార్యదర్శి బి.నాగరాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్, నేతలు జేమ్స్, గురుప్రసాద్ రావు, క్రిష్టారెడ్డి, వికాస్ సింగ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత, ముస్లిం, క్రైస్తవులకు షెడ్యూల్ కులాల హెూదా ఇచ్చి కుల గణన చేపట్టాలి

- దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

దళిత ముస్లిం క్రైస్తవులకు షెడ్యూల్ కులాల హెూదా ఇచ్చి కుల గణన చేపట్టాలని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తార్నాకలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం షెడ్యూల్ కులాల హెూదా ఇచ్చి కులగణన చేపట్టి అనుకూలంగా అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని త్వరలోనే చేపడుతున్న కులగణనలో తెలంగాణ దళిత, ముస్లిం, క్రైస్తవుల మత స్వేచ్ఛను కూడా పరిరక్షించి వారికి కులపరమైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మండల కమిషన్ నుండి మొదలుకుంటే జస్టిస్ రంగనాథ్ కమిషన్ వరకు జాతీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కమిషన్లన్నీ సామాజికంగా ఆర్థికంగా వెను కబడిన దళిత, క్రైస్తవ, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేశాయన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కులగణనలో మత కుల జనాభాను లెక్కించి అన్ని రంగాల్లో వారికి రావాల్సిన వాటిని ఇవ్వాల్సి ందిగా విజ్ఞప్తి చేస్తూ రిజిస్టర్ పోస్టు ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి బీసీ కమిషన్‌కు లేఖ పంపినట్లు ప్రొ. గాలి వినోద్ కుమార్ తెలిపారు.

పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలు





- ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతుల గదులు
- ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య
- ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల విద్యా బోధన
- జిల్లాలో 5 లక్షల 50 వేల పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తాం
- జిల్లాలో త్వరలో 85 వేల 8.83 ఏకరూప దుస్తులు పంపిణీ
- బడిబాట కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా అధికారి రేణుక దేవి వెల్లడి

నవతెలంగాణ-పెద్దేముల్

ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మంబాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట రెండో రోజు కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రేణుకదేవి పాల్గొని ప్రారంభించారు. మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, మినరల్ వాటర్, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఉచిత యూనిఫాం తదితర సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠ శాలలో పిల్లలను చేర్పించాలని విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల విద్యా బోధన బోధిస్తున్నారన్నారు. వికారాబాద్ జిల్లాలో 5 లక్షల 50 వేలు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయ న్నారు. జిల్లాలో త్వరలో 85 వేల, 883 విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. జిల్లాలో ఉపాధ్యాయులు మంచి విద్య బోధ న అందించడం ద్వారానే 10వ తరగతి మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ విద్యాధికారి వెంకటయ్య గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్ నాథ్, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్లు జ్యోతి, మంజుల, ఉపాధ్యా యులు మాధురి, విజయలక్ష్మి, సంగీత, అనంతయ్య శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలనకు చరమగీతం

- ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలనకు చరమగీతం పాడారన్నారు.గత ఐదు సంవత్సరాలుగా అరాచక పాలన కొనసాగిందని దానికి అన్ని వర్గాల ప్రజలు గొప్ప కార్యదీక్షత గల ఎంతో అనుభవమున్న నాయకుడు చంద్రబాబు నాయుడును తమ ఓటు ద్వారా ఎన్ను కొని ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నట్టు భావిస్తున్నారని ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ సంఘం గౌరవ అధ్యక్షులు పూర్ణచంద్రావు పేర్కొన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పెన్షనర్స్‌ను నానా విధాల ఇబ్బందులకు గురి చేసిందని అందుకే 70 సంవత్సరాల వయస్సులో పెన్షనర్స్ అందరూ కలిసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా కూటమి కి మద్దతుగా ప్రజా క్షేత్రంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మహెూత్తర కార్యక్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లిన తమకు చంద్రబాబు నాయుడు ఘన విజయం సాధించడం అత్యంత సంతోషదాయకమని, రాబోవు ఐదు సంవత్సరాలలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని భావిస్తున్నామని భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందే కార్యక్రమంలో తమ వంతు భాగస్వామ్యం అందిస్తామని తెలిపారు.

10న వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరవ స్నాతకోత్సవం జూన్ 10న రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతుందని వ్యవసాయశాఖ కార్యదర్శి, ఇన్ చార్జి ఉపకులపతి ఎం. రఘునందన్ రావు తెలిపారు. తెలంగాణ గవర్న ర్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి సీపీ రాధాకృ ష్ణన్ అధ్యక్షతన ఈ స్నాతకోత్సవం జరుగుతుందని, భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ చెల్లా శ్రీనివాసులు శెట్టి ముఖ్యఅతిథిగా పాల్గొని స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారని రఘునందన్ రావు వివరించారు. 587 విద్యార్థులకి అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలని, 165 విద్యార్థులకి పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలని అందజేయనున్నట్లు తెలిపారు. 11 మంది పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు, 8 మంది యూజీ విద్యార్థులు బంగారు పతకాలు పొందనున్నారని ఆయన తెలిపారు.

నవతెలంగాణ

3

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

శనివారం | జూన్ 08, 2024 | www.navatelangana.com

అభివృద్ధి పనులను ప్రారంభించాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల కోడ్‌తో నాచారం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఆగిపోయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రం అందజేశారు. వర్షాకాలం వచ్చినా నాచారం పెద్దనాలా డీసిల్టింగ్ పనులు చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాబా నగర్ ఎస్టీపీ నుంచి నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్ లైన్‌పై చాలా కాలనీల వర్షపు నీటిలైన్‌లు కలిపారని, కానీ ఈ ట్రంక్ లైన్‌కు ఎలాంటి మెయింటెనెన్స్ చేయకపోతే చాలా కాలనీలు ముంపునకు గురవుతాయని పేర్కొన్నారు. ఇందిరానగర్‌లో ఉన్న ట్రంక్ లైన్‌లోని సిల్ట్ తొలగింపు పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం లబ్దిదారులపై ప్రయివేట్ వ్యక్తులు దాడి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని చైతన్య నగర్ హెచ్‌బీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కొంత మంది ప్రయివేట్ వ్యక్తులు డబుల్ బెడ్రూం లబ్ధిదారులపై దాడి చేసి లబ్ధిదారుల ఇండ్లకు తాళాలు వేశారు. ఇదేంటని ప్రశ్నించిన లబ్ధిదారులపై దాడి చేయడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బాధితులు తమకు రక్షణ కల్పించాలని కుషాయిగూడ ఏసీపీ మహేష్, సీఐ రాజు నాయక్‌లకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మల్కాజిగిరి అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధిపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో మల్కాజిగిరిలోని అన్ని డివిజన్ల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గాన్ని రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కలిగించే ందుకు రైల్వే ఉన్నతాధికారులకు, డ్రయినేజీ, తాగునీరు సమస్యల పరిష్కారానికి జలమండలి ఉన్నతాధికారులకు, పలు కాలనీల్లో బాక్స్ డ్రయినేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రయినేజీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కూడలిల సుందరీకరణ వంటి పలు అభివృద్ధి పనులపై చర్చించి నూతన అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేశారు. టెండర్ అయి మధ్యలో నిలిచిపోయిన పనుల పునరుద్ధరణకు, ప్రారంభించబోయే పనుల కోసం, జరుగుతున్న పనులపై ఆయా శాఖల అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, జీకే. హనుమంతరావు, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, కరంచంద్, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శ్రీనివాసులు, మల్లేష్ గౌడ్, సయ్యద్ మోసిన్, బాలకృష్ణ, భాగ్యానంద్, ఉస్మాన్, ఇబ్రహీం, వంశీ, మహేష్, సూర్య ప్రకాష్, మల్లేష్ యాదవ్, సర్వే నరేష్ ,నరసింగరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీ స్వార్థ ప్రయోజనాలకు మమ్మల్ని బలి చేయాలని చూస్తావా

- నాపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలకు సిద్ధం
- కార్పొరేటర్ సుభాష్ నాయక్



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి స్వార్థ రాజకీయాల కోసం తనను వ్యక్తిగతంగా కించపరిచే పనులు చేస్తున్నారని పీర్జాదిగూడ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడు తూ.. మేయర్ తన అనుచర వర్గం వారు కావాలనే తనను వ్యక్తిగతంగా దూషిస్తున్నారని మండిపడ్డారు. గత గురువారం మేయర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తనపై వ్యక్తిగత దూషణలు చేశారని పేర్కొన్నా రు. తాను కేవలం డివిజన్ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వచ్చానని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తనను చులకన చేసే విధంగా మేయర్ వర్గం వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని, అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కేసు పెడుతానని హెచ్చరించారు.

పార్కు స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకునేది



- పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పోచారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యంనంపేట్ శ్రీవేంకటేశ్వర హౌసింగ్ కాలనీలోని సర్వే నెంబర్ 137.138లోని 8 వేల గజాల స్థలం కబ్జా కు గురవుతుందని, ఆ కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. కబ్జా కాకుండా రూ.20లక్షల మున్సిపల్ నిధులతో ఫెన్సింగ్ వేయించామని తెలిపారు. కబ్జాదారుల తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోచారం మున్సిపల్‌లో పార్క్ స్థలాలు కబ్జాలు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సుర్వి రవీందర్, నాయకులు నర్రి కాశయ్య, అకిటి బాల్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, బైర ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

శ్రీరంగ గిరిపై రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో నేటి ఉత్సవ కార్యక్రమం మొదలైంది. అనంతరం ప్రభాత ఆరాధన, తిరుప్పావై, ప్రాబోధకి ఆరగింపు జరిగాయి. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పభుదాస్, దేవేందర్‌రెడ్డి స్వామి వారి సేవా కైంకర్యంలో పాల్గొన్నారు. అనంతరం ద్వారతోరణ ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్రహవనం జరిగాయి. ప్రసాదాన్ని సంతానార్థులైన జంటలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సాయం అందజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, ఆకుల మహేందర్, జంపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల పక్కనే చెత్త..ఇబ్బందుల్లో ప్రజలు

- పందుల స్వైరవిహారంతో తప్పని కష్టాలు
- పట్టింపులేని మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-కీసర

ఇండ్ల పక్కనే చెత్త వేయడంతో ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. చుట్టూ చెత్తతో పాటు పందుల స్వైర విహారంతో సమీప కాలనీల ప్రజలు గత కొన్ని నెలలుగా రోగాల బారిన పడుతున్నారు. అయినా నాగారం మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నారు. నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి గ్రామంలోని హనుమాన్ నగర్‌కాలనీలో రోడ్డు పక్కనే ప్రజలు చెత్తను వేస్తుండటంతో సమీప ప్రజలు చెత్త దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. చెత్త ఇక్కడ వేయొద్దని మున్సిపల్ అధికారులు బోర్డు ఏర్పాటు చేసిన ఎవరూ పట్టించుకోకుండా యధేచ్ఛగా చెత్తను వేస్తున్నారు. చెత్త సమీపంలో కంప చెట్లు ఎక్కువగా ఉండటంతో పందులు స్వైర విహారం చేయడంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వినాయకుడి గుడి నుంచి ముందు కాలనీలకు వెళ్లేవారు ఆ రోడ్డుగుండా వెళ్లాలంటేనే ముఖాలకు అడ్డుగా కర్చీఫ్ పెట్టుకుంటూ నడవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాగారం మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో తమ సమస్యను ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త, పందుల సమస్యను మున్సిపల్ అధికారులు పరిష్కరించక పోతే జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకెళ్తామని ప్రజలు తెలిపారు.



చెత్త, పందుల సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం



ప్రతీ రోజు ఇక్కడ కొందరు వ్యక్తులు చెత్త వేస్తుండటంతో చాలా దుర్వాసన వస్తుంది. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. వర్షం వస్తే చెత్త వాసన మరింతగా పెరిగిపోతుంది. పందులు పెద్ద ఎత్తున్న చెత్తలో బోర్లుతూ ఉండటంతో దుర్వాసన ఎక్కువ అవుతుంది. సమస్యను పరిష్కరించాలని పలు మార్లు అధికారులకు ,ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

-తరిగొప్పుల సురేందర్ , స్థానికులు

ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి

- జలమండలి పూర్వపు అధికారుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకే చోట పనిచేసిన వారు పదవీ విరమణ అనంతరం కలుసుకోవడం, ఆత్మీ య సమ్మేళనంలో గత అనుభవాలను గుర్తుచేసుకోవడం ఓ ముధురానుభూతిని మిగుల్చుతుందని జలమండలి అధికారు లు తెలిపారు. శుక్రవారం మారేడ్ పల్లి జీఎం వినోద్ నేతృత్వంలో మహేంద్రహిల్స్ లో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ -7 మారేడ్ పల్లిలో పనిచేసి పదవీ విరమణ పొందిన జీఎం, డీజీఎం, మేనేజర్లు, అధికారులంతా హాజరయ్యారు. ఇటీవలే ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పదవీవిరమణ పొందిన శ్రీధర్ బాబు, వెంకటేశ్వర్లు, ఆనం ద్ స్వరూప్, ప్రభాకర్ తదిరులు పాల్గొ న్నారు. వీరితోపాటు ప్రస్తుతం సీజీఎంగా పనిచేస్తున్న ప్రభు, డైరెక్టర్లు రవికుమార్, స్వామి తదితరులు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనంలో తాము పనిచేసిన సమయంలో జరిగిన సన్నివేశాలు, గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. సమావే శం అనంతరం పూర్వపు అధికారులతో పాటు వేసవిలో నీటి సరఫరా, ట్యాంకర్ మేనేజ్ మెంట్ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు మెమొంటోలు అందించారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

- మూడో అంతస్తుపై నుంచి దూకిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

లాలాగూడలో పోలీసులను చూసి భయాందోళనతో పారిపోయే క్రమంలో భవనంపై నుంచి దూకి ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి లాలాగూడలోని పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడి చేశారు. పోలీసులు వస్తున్న విషయాన్ని గమనించిన పేకాటరాయుళ్ల అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ క్రమంలో భయాందోళనకు గురైన వినయ్(35) తప్పించుకునే ప్రయత్నంలో మూడంతస్తుల భవనంపై నుంచి దూకేశాడు. దాంతో తీవ్రగాయాలైన వినయ్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఇదిలావుండగా వినయ్ మృతిపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వినయ్ బిల్డింగ్‌పై నుంచి పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో దూకేశాడా లేకా మరో కారణ ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వినయ్‌ని పోలీసులు కొట్టడం వల్లే మనస్థాపానికి గురై బిల్డింగ్ పైనుంచి దూకేశాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్నికోణాల్లో విచారిస్తున్నారు.

రోనాల్డ్ రోస్‌ను కలిసిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. చర్లపల్లిలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలవారికి గ్రేవ్ యార్డు నిర్మించాలని గతంలో ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు. ఎలక్షన్ కోడ్‌తో పనులు నిలిచి పోయాయని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసినందున గ్రేవ్ యార్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌కు సమస్యను వివరించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చర్లపల్లి డివిజన్‌కు నూతన కరెంట్ పోల్స్ 250హై మాస్ లైట్స్, సాధారణ లైట్స్ మంజూరు చేయాలని, వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా నాలాలపై కప్పులు అమర్చాలని, డీసెల్టింగ్ పనులు చేపట్టాలని కోరారు. కార్పొరేటర్ సమర్పించిన వినతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్ వెంటనే శ్రీదేవి యాదవ్ అడిగిన పనులను మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ రోనాల్డ్‌రాస్‌కు కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలను చేర్పించండి



- రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ సిబ్బంది

నవతెలంగాణ-జవహర్‌నగర్

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిల్లలను చేర్పించాలని శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ మైనార్టీ కమిటీ సభ్యులు, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ సిబ్బందితో కలిసి అన్ని మసీదుల దగ్గర క్యాంపులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో బాలుర కోసం జగన్ గూడలో, బాలికల కోసం రాంపల్లి ఎక్స్ రోడ్ దగ్గర రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలు ఉన్నాయని తెలిపారు. ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని పేరొకన్నారు. నాణ్యమైన ఉచిత విద్య, హాస్టల్ వసతి కలదని, యూనిఫామ్స్, నోట్ బుక్స్, పుస్తకాలు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందించి పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. జవహర్ నగర్‌లోని ప్రతి ముస్లింలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాదిక్, రఫిక్, మతీన్, హైమత్ పాషా, ఖాసీం శంషోద్దీన్, ఇమామ్, ఫైజల్ పాల్గొన్నారు.

'బడిబాట'ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



- కౌన్సిలర్ ఎలిజాల నాగేష్‌గౌడ్

నవతెలంగాణ-కీసర

ప్రభుత్వం అమలు చేస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఎలిజాల నాగేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుచున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిడు పిల్లలు చదువుకునేందుకు ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యారులకు మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

అల్వాల్‌లో బడిబాట కార్యక్రమం

అల్వాల్‌లో..

అల్వాల్‌లోని టెంపుల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల టీచర్లు శుక్రవారం బడి బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం ధనలక్ష్మీ మాట్లాడుతూ.. సర్కార్ బడుల్లో అన్ని వసతులు కల్పిస్తారని తెలిపారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అత్యంత అనుభవం గల ఉపాధ్యాయులతో పాఠాలు బోధిస్తామని చెప్పారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు తోడ్పడాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రవంతి, సంతోషి, సులోచన, తదితరులున్నారు.



సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని 135 డివిజన్ కాలనీలోని నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. అధికారులతో చర్చించి తగు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, శంకర్, శోభన్ తదితరులున్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



నవతెలంగాణ-కీసర

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కీసర జెడ్పీటీసీ బెస్త వెంకటేష్, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం చీర్యాల గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్, పాల్గొన్నారు.

తూంకుంటలో ప్రతీ సోమవారం ప్రజావాణి



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ప్రతీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహింపబడుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తూంకుంట పట్టణ ప్రజలను కోరారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ 13రోజులపాటు సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ అదనపు బాధ్యతలను హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

నవతెలంగాణ,సిటీబ్యూరో

బిల్ కలెక్టర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-కీసర

మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న బిల్ కలెక్టరకు ఉద్యోగ భద్రత కల్పించాలని బిల్ కలెక్టర్లు పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు, నగరంలోని సీడీఎంఏ కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం తమను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించిందని, దీంతో తమ వేతనంలో పెద్ద ఎత్తున కోత పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి తమ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు బాబు, సబిత, భిక్షపతి, రమేష్, ధర్మారెడ్డి, లక్ష్మన్, సాయికృష్ణ, దుర్గేష్, మహేష్, శ్రీధర్, మహేష్ ప్రసాద్, అనీల్, పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బక్రీద్ పండగ సందర్భంగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సిఐ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మసీద్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ ఎ.సి.పి జి.హనుమంతరావుని ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కలిశాడు.ఆయనతో పాటు శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

'గ్రూప్-1' పకడ్బందీగా నిర్వహించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగాచ ఎలాంటి తప్పిదాల్లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో 105 సెంటర్లు ఉన్నాయనీ, 69,727 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. డిపార్టుమెంట్ ఆఫీసర్స్ 105 మంది, జాయింట్ కస్టోడియన్ ఆఫీసర్స్ 7, స్ట్రాంగ్ రూమ్స్ 7, రూట్స్ 18, రూటు ఆఫీసర్స్ 18 మంది, ఫ్లయింగ్ స్కాట్స్ 22 మంది, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్ 276, అబ్జర్వర్స్ 105 మందిని నియమించినట్టు తెలిపారు. జూన్ 9న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు చేపట్టాల్సిన విధి విధానాలపై డిపార్టుమెంట్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారులు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా, అతి జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయతో పని చేయాలనీ, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డిపార్టుమెంట్ ఆఫీసర్లు కేంద్రాల్లో సిట్టింగ్ అరేంజ్‌మెంట్ వసతులను పరిశీలించాలన్నారు. ప్రశాపత్రాల తరలింపులో అప్రమత్తంగా వ్యవహరించాలనీ, పోలీస్ బందోబస్తు ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలనీ, పరీక్షా సమయంలో మూడు గంటల పాటు జిరాక్స్ సెంటర్లను పూర్తిగా మూసి వేయించాలన్నారు. ఆడ, మగ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలన్నారు. 100శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు. మాస్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా విద్యుత్, టాయిలెట్స్, తాగునీరు అందుబాటులో ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. రూట్ అధికారులు తమ లోకేషన్లను ముందస్తుగానే చూసుకోవాలనీ, శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని తెలిపారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుని ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి తప్పులు జరిగినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. పరీక్ష రోజు ప్రతి సెంటర్‌ను మూడు సార్లు పరిశీలించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అనుమతి ఉంటుందనీ, ఉదయం 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోనికి అనుమతించబడదని తెలిపారు పరీక్ష కేంద్రం మెయిన్ గేటు ఉదయం 10 గంటలకు మూసేయాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒక్కరోజు ముందుగా తమ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష కేంద్రం ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, హ్యాండ్ బ్యాగులు, అనుమతించబడదని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగుతుందనీ, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు పాటించాలని సూచించారు. అభ్యర్థులు ఆందోళనకు గురి కావద్దనీ, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ప్రశ్నాపత్రాన్ని భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను సన్నద్ధం చేయాలని జిల్లాకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నాపత్రాలు చేరుకుంటున్నందున వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే భవనాలు నిర్మించాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే భవనాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గాంధీనగర్ పారిశ్రామిక వాడలో గల శ్రీ భవాని శ్రమశక్తి కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు అతిథులుగా ఏఐటీయూసీ ప్రకాశం జిల్లా నాయకులు బాలకోటయ్య, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఏసురత్నం అతిథులుగా హాజరై ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ సంఘం కొరకు ఉన్న ఖాళీస్థలంలో భవనం నిర్మించుకోవడానికి అందరు కలిసికట్టుగా పనిచేసి, ఉద్యమించాలని మన హక్కులను సాధించుకోగలుగుతామని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండాలని పోరాటం చేసిందే ఏఐటీయూసీనని పేరొన్నారు. భవన నిర్మాణ, కార్మికులందరికి ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యం, ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలం కొరకు రానున్న రోజుల్లో పోరాటం నిర్వహించుకోడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్షులు నాగప్ప, ఉపాధ్యక్షుడు సాయిలు నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, వి. శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు వి.హరినాథ్ రావు, దళిత సంఘం అధ్యక్షుడు చర్లపల్లి రాములు, బాబు, భవన నిర్మాణ సంఘం నాయకులు రవి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ జవహర్ కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ రూ.9 లక్షలతో వేయనున్న డ్రయినేజీ పనులను కాలనీ వాసులతో కలిసి పనులు ప్రారంభించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. బస్తీలో సమస్యలు స్థానిక వెల్ఫేర్ సంఘం ప్రతినిధులను అడగి తెలుసుకున్నారు. మరి కొంత మేరకు డ్రయినేజీ లైన్ పెండింగ్ ఉందన్న స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే అక్కడున్న జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ ఎక్కడెక్కడ పెండింగ్ పనులు ఉన్నాయో ఎంత నిధులు కావాలో అంచనాలు తయారు చేయమని ఆదేశించారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని, పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నాలా రిటర్నింగ్ వాల్ పనుల కొరకు అంచనాలు తయారుచేశారని పేర్కొన్నారు. అతి త్వరలో నిధులు మంజూరు చేసుకుని పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాము ముదిరాజ్, కుక్కల కీర్తి, వెంకటేష్, సుబ్బారాయుడు, విద్యాసాగర్, రామ నరసయ్య, శ్రీనివాస్, విజయ లక్ష్మి కమల, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో పలు సమస్యలపై పాదయాత్ర

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో రోడ్లు, డ్రయినేజీ లైన్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని, కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, కార్పొరేటర్ జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి, కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విజయనగర్ కాలనీలో కొన్ని డ్రయినేజీలు, సీసీ రోడ్లు గతంలోనే నిర్మించడం జరిగిందని, పెండింగ్ ఉన్న డ్రయినేజీ లైన్లను త్వరలో పూర్తిచేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ వైర్లకు, పారిశుధ్యనికి సంబంధించి, వర్షం నీరు నిల్వవుండడం వంటి సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో ఉన్న సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ డి.నరసిం హులు, ఎస్.ఎఫ్.ఎ సుదర్శన్, సూపర్‌వైజర్ నరేందర్, విజయనగర్ కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ ప్రెసి డెంట్ బి.సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్స్ పి.మురళీకృష్ణ మోహన్ రాజేశ్వరి పాల్గొన్నారు.

ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలి



- వీవీఎంహెచ్ఎస్ ప్రిన్సిపల్ మండవ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారానే వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ 'వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్' లో శివ డయాగ్నస్టిక్ భాగ్యలక్ష్మి కాలనీ వారిచే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ...ఉపాధ్యాయులకు పాఠశాల ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యంతో ఉండాలని కనీసం సంవత్సరానికి ఒకసారైనా విధిగా పరీక్షలు చేయించుకోవాలని తను ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తూ... ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏవైనా అనారోగ్య సూచనలు కనిపిస్తే వెంటనే వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ. శ్రీనివాస్ గౌడ్ కరెస్పాండెంట్ ఎం.సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం



టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటిరెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటిరెడ్డితో 'ఇంటరాక్షన్ ప్రోగ్రాం' టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీలో శుక్రవారం నిర్వహించారు. 10వ తరగతి 100 శాతం ఉత్తీర్ణత, అత్యధికంగా 10/10 జీపీఏ రావడానికి కృషిచేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఉపాధ్యాయ బృందానికి 2024 - 2025 విద్యా సంవత్సరానికి తగు సూచనలు ఇస్తూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన విద్యా విధానాన్ని అవలంబిస్తూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా బోధన అందించాలని సూచించారు. విద్యతో పాటు సంస్కారవంతులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యతను గుర్తు చేశారు. సెల్ ఫోన్, టీవీ వంటి మాధ్యమాలకు దూరంగా ఉండే విధంగా తగు సూచనలు అందించాలని తెలియజేశారు. జీవిత విలువలతో పాటు చక్కటి క్రమశిక్షణ అలవర్చుకునే విధంగా విద్యార్థిని విద్యార్థుల మనస్తత్వాన్ని గమనించి, మానసిక దృఢత్వాన్ని మనోధైర్యాన్ని నింపుతూ.. కాలానికి అనుగుణంగా ప్రణాళికను రూపొందించి పరిపూర్ణమైన విద్యార్థులుగా తయారు చేయడం మన బాధ్యతని వారు సూచించారు.

ఆహార పదార్థాల కల్తీతో.. అనారోగ్యం పాలవుతున్న ప్రజలు





- నిబంధనలు పాటించని వ్యాపారులు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ రాయుల్లు
- ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో మరింతగా కల్తీ

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలలో ప్రజల నిత్యావసరాల కోసం ఉపయోగించే హెూటల్స్, బేకరీల వివిధ పదార్థాలు కేకలు, ఐస్ క్రీములు, జ్యూస్ బండిలు, కేకులు, కల్తీ నూనెలు ఐస్ క్రీమ్‌లు రెస్టారెంట్స్, పండ్లు, ఆకుకూరలు వంటి అనేక తినే ఆహార పదార్థాలలో కల్తీమయంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని.. వివిధ ప్రాంతాలలో పలువురు ప్రజలు తెలియజేస్తున్నారు. లాభార్జినే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలను విస్మరిస్తూ కల్తీని నియంత్రించే అధికారులు లేకపోవడంతో కొందరు వ్యాపారస్తులు తినే ఆహార పదార్థాలు అతి తక్కువ నాణ్యతతో డబ్బు ఎక్కువ సంపాదించాలని కల్తీకి పాల్పడుతున్నారు. అనేకమంది ముఖ్యంగా చిన్నపిల్లలు వాంతులు విరోచనాలతో ఆస్పత్రిల పాలవుతున్నారని ప్రజలు తెలిపారు.

దుండిగల్ మునిసిపాలిటీకి ఆహార కల్తీ నియంత్రించే అధికారి లేరా..!

అతిపెద్ద జనాభా కలిగిన దుండిగల్ మున్సిపాలిటీలో వివిధ శాఖలకు అధికారి తప్పనిసరి విధులు నిర్వహించవలసి ఉండగా.. ఆహార కల్తీ నియంత్రించే అధికారి (ఫుడ్ ఇన్‌స్పెక్టర్) సంవత్సరాల తరబడి ఈ మున్సిపాలిటీ లేకపోవడమే వ్యాపారస్తులకు ఆడిందే ఆటగా విచ్చలవిడిగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజల అరోగ్యాలతో ఆటాడుకుంటున్నారు. తాజాగా దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని కెవిఆర్ వ్యాలీ ప్రణీత్ కార్యాలయం ఎదురుగా గల ఓవెన్ అండ్ స్పైస్ బేకరీలో కాలనీకి చెందిన ప్రవీణ్ తన కుటుంబంలో పుట్టినరోజు సందర్భంగా ఈ బేకరీకి వచ్చాడు. కౌంటర్‌లోని వ్యక్తిని తాజాగా ఉందా లేదా అడిగి మరీ గురువారం రాత్రి కొని, ఇంటికి తీసుకొని, పుట్టినరోజు సందర్భంగా తీసుకెళ్లి పాడై పోయిన కేకును తెలియక ఇంటిల్లిపాటి తిని అనారోగ్యాల పాలయ్యారు. వెంటనే అదే కేకును బేకరీకి తీసుకువెళ్లి సిబ్బందికి తినమని తెలిపి తినిపించగా వారే స్వయంగా కేకు పాడైపోయిందని తెలుపడం జరిగింది. ఇదే బేకరీ వారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుచు తయారు చేసే అపరిశుభ్రమైన పట్టించుకునేవారు లేకపోవడంతో... ఇలాంటి సంఘటన కేవలం ఉదాహరణ మాత్రమే. ఇలాంటి సంఘటనలు దుండిగల్ మున్సిపల్ పరిధిలో అనేక అనేకం జరుగుతున్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు.



దుండిగల్ మున్సిపాలిటీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అధికారి లేని విషయం వాస్తవమేనని.. కొన్ని సందర్భాలలో తాత్కాలిక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇటువంటి సంఘటనలపై చర్యలు తప్పక తీసుకుంటా మని సత్యనారాయణ తెలిపారు.

దుండిగల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ..

మిస్సింగ్ కేసును చేదించిన పోలీసులు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పదేండ్ల బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న బాలానగర్ సీఐ నవీన్ కుమార్ వెంటనే స్పందించి, సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలోనే బాలానగర్ పోలీసులు కేసును చేదించారు. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీహెచ్‌బీ కాలనీ నివాసితుడు ఎలిమినేటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఎలిమినేటి కృతిక కళ్యాణ్ రెడ్డి (10), గురువారం సాయంత్రం ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్ళిన పదేళ్ళ బాలుడు కనిపించకుండా పోయాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా గాలింపు చేపట్టారు. సైకిల్ పై గండిమైసమ్మ వైపు వెళ్లినట్లు గ్రహించిన పోలీసులు. కేసును కొద్ది గంటల్లో చేదించి, బాలున్ని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించడంతో వారుపోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్ 1 పరీక్షలకు అన్ని రూట్లలో బస్సులు నడపబడాతాయి..

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఈ నెల 9 వ తేదీన జరిగే గ్రూప్ 1 పరీక్షలు రాసే అభ్యర్థులకు, కూకట్‌పల్లి డిపో నుంచి అన్ని రూట్లలో బస్సులు నడపబడుతాయని డిపో మేనేజర్ ఇషాక్ బిన్ మొహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సారి 30 మంది ఏదైనా సెంటర్‌కి ఉన్నప్పటికీ 1.5 చొప్పున చార్జీతో బస్సులు అందుబాటులో ఉంటాయనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూకట్ పల్లి డిపో మేనేజర్ కోరారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని (కేయస్ఆర్ పిఎ) పోలిన సంపత్ పుట్టినరోజు సందర్భంగా, కే.ఎస్.ఆర్ ని కలిసి శాలువాతో సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కేఎస్ఆర్ కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ-దుండిగల్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌ల ప్రజలు కలిసి వారి సమస్యలను తెలియజేశారు. దానికి సానుకూలంగా స్పందించిన కే.ఎస్.ఆర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తానెప్పుడూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్

రోబోటిక్ సర్జరీతో మూత్రాశయ రంధ్రానికి చికిత్స



- విజయవంతంగా నిర్వహించిన ఏఐఎన్‌యూ వైద్యులు
- 35 ఏండ్ల క్రితం సాధారణ ప్రసవం కారణంగా రంధ్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో

యూరాలజీ రంగంలోనే సరికొత్త చరిత్ర సృష్టించేలా.. మూత్రాశయానికి పడిన అతిపెద్ద రంధ్రాన్ని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ విన్సీ రోబోటిక్ టెక్నాలజీ సాయంతో ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు మూసేసి రోగికి ఊరట కల్పించారు. వివరాలను ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సయ్యద్ మహ్మద్ గౌస్ ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్న సీనియర్ కన్సల్టెంట్ మహిళా యూరాలజిస్ట్ డాక్టర్ సారికా పాండ్యాతో వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లాకు చెందిన 56 ఏండ్ల మహిళ.. 35 ఏండ్లుగా ఈ సమస్యతో బాధపడుతున్నారు. అప్పట్లో సాధారణ ప్రసవం అయినప్పుడు ఆమె మూత్రాశయానికి పెద్ద రంధ్రం పడింది. అది దాదాపు ఐదారు సెంటీమీటర్ల పొడవు ఉంది. ఈ రంధ్రం కారణంగా ఆమెకు మూత్రం నిలిచేది కాదు. ఎప్పుడూ కారిపోతూనే ఉండేది. డైపర్లు లేదా ఏదైనా బట్ట అడ్డుపెట్టుకుని ఇన్నాళ్లూ ఆమె ఎలాగోలా కాలం గడిపేసేవారు. ఇటీవల ఆమె భర్తకు మూత్రపిండాల్లో రాళ్ల తీయించడానికి ఆస్పత్రికి వచ్చారు. అప్పుడు ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలను చూసి, తన సమస్య కూడా చెప్పి, దానికి ఏదైనా పరిష్కారం ఉందా అని ఆమె అడిగారు. అప్పుడు తగిన వైద్య పరీక్షలు చేసి చూసి.. ఇన్నాళ్లగా ఎందుకు చూపించుకోలేదని అడిగాం. దానికి ఆమె.. కొందరు వైద్యుల వద్దకు వెళ్లినా రంధ్రం పెద్దది కావడంతో తాము ఏమీ చేయలేమని చేతులు ఎత్తేయడం లాంటి కారణాలు చెప్పారు. హాస్పిటల్‌లో ఉన్న అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ సాయంతో మిల్లీమీటర్ల స్థాయి రంధ్రాలను కూడా వదలకుండా మొత్తం రంధ్రాన్ని చిన్న చిన్న కోతలతోనే పూడ్చారు.



తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ ఇన్ఫ్రాక్ చైర్మన్‌గా నియమితులైన చల్లా నర్సింహారెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గట్టు బాలకృష్ణ, దొబ్బ అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్ పేట్



నవతెలంగాణ-సిటీబ్యూరో
సుప్రజ ఏ యూనిట్ ఆఫ్ దంతూరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగా విజయ్ కుమార్ జన్మ దినం సందర్భంగా..రెడీ ఫోర్ సర్వ్ ఫౌండేషన్‌లో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఇంటర్ బోర్డు కార్యాలయం ముట్టడి





నవతెలంగాణ - సంతోష్ నగర్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్ మాట్లాడుతూ...కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలల మాఫియాపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేటు జూనియర్ కళాశాలలోని ఫీజుల దోపిడిని అరికట్టాలని కోరారు. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం గుర్తింపు లేని జూనియర్ కళాశాలలను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని చెప్పారు. కార్పొరేట్ కళాశాలలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలలో స్టడీ మెటీరియల్, యూనిఫార్మ్ పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా నాయకులు వంశీ, రఘు, అనిల్, పవన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల



నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైఫుద్దీన్ షఫీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పరిధిలోని పలు ప్రాంతాలలో సీసీ రోడ్డు, డ్రైనేజీ, పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే బలల ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట నియోజకవర్గం కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రజలకు సురక్షిత తాగునీరందిస్తాం'

నవతెలంగాణ - మలక్ పేట్







మలక్‌పేట్ నియోజకవర్గం ప్రజలకు సురక్షిత తాగునీరందిస్తామని ఎమ్మెల్యే బలాల అన్నారు. మలక్ పేట్ పల్టాన్ ప్రాంతంలో రూ.7లక్షల 18 వేలతో ఏర్పాటు చేసిన బూస్టర్ పంప్‌ను ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులు సురక్షిత నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే బూస్టర్ పంప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మినహాజుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

• కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి

నవతెలంగాణ - హయత్ నగర్

యువత క్రీడల్లోనూ రాణించాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు ప్రాంగణంలో కార్పొరేటర్ నేతృత్వంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులకు గణేష్ నగర్ కాలనీ ఫేస్ -1కు చెందిన మౌలానా బాబా టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిల్లలను సెల్ ఫోన్లకు వ్యసనపరులను కానివ్వకుండా వివిధ రకాల క్రీడలకు అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. క్రీడలు ఆడడం వలన ఆరోగ్య రీత్యా దృఢంగా, మానసిక ఉల్లాసంగా ఉండడమే కాకుండా ఎటువంటి చెడు వ్యసనాలకు అలవాట్లు కాకుండా ఉంటారని అన్నారు. విద్యతోపాటు క్రీడలు ఆడడానికి పిల్లలను, యువతను ప్రోత్సహించాలని కోరారు. పరిసర ప్రాంతాల నుండి పెద్ద చెరువు ప్రాంగణానికి వాకింగ్ కోసం, వివిధ వ్యాయామాల కోసం, క్రీడల కోసం వచ్చే ప్రజలకు వసతులు కల్పనలో, అభివృద్ధికి కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ జలంధర్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, వేమన్ రెడ్డి, కవితా రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ మల్లాపూర్ గ్రామంలో చింతుల్ల కోటేశ్ తండ్రి చింతుల్ల రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిగురింత నరసింహారెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి శుక్రవారం అక్కడికి చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పన్నాల రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మహేష్, నగేష్, అనిల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - బడంగ్ పేట్

టీజీపీఎస్సీ

గ్రూప్ 1 ఎగ్జామ్స్‌కు ప్రత్యేక బస్సులు



నవతెలంగాణ - హయత్ నగర్

హయత్ నగర్ 1 డిపో నుండి టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఎగ్జామ్స్ కు ప్రత్యేక ఆర్టీసీ బస్సులతో పాటు అభ్యర్థులకు సెంటర్ సమాచారం తెలిపేందుకు ప్రత్యేక కౌంటర్‌ను హయత్ నగర్ బస్టాండ్‌లో ఏర్పాటు చేస్తున్నామని డిపో మేనేజర్ విజయ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగే టీజీపీఎస్ సీ గ్రూప్ 1 ఎగ్జామ్స్‌కు దూర ప్రాంతాల నుండి వచ్చే వారు సిటీ బస్సులు, పరీక్షా కేంద్రాలకు వెళ్లే బస్సుల రాకపోకల గురించి ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 9700000459 ద్వారా స్టేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించాలని కోరారు. ప్రత్యేక బస్సులు కావాలంటే 45మంది ఉంటే 9959226138, 7382826476 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం



నవతెలంగాణ - సంతోష్ నగర్

వేర్వేరు ఘటనల్లో నవవధువు, ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సాయికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఐఎస్ సదన్ డివిజన్లోని ఓ కాలనీలో ఉంటున్న యువకుడు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. గత నెల మే 24న అతనికి ఓ యువతితో వివాహమైంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నెల 4న ఉదయం విధులకు వెళ్లిన ఆ యువకుడు మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా సదరు యువతి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు అతనికి చెప్పారు. దీంతో సమీప బంధువుల వద్ద ఆమె ఆచూకీ కోసం ఆరా తీసినా ఫలితం లేకపోయింది. యువతి భర్త సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మరో ఘటనలో వృద్ధుడు..



విజయవాడకు చెందిన కందవల్లి నాగేశ్వరరావు సైదాబాద్ డివిజన్ కరణ్బాగ్ కాలనీలోని కుమార్తె వద్ద ఉంటున్నాడు. మే 30న ఇంట్లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బయటికి వెళ్లాడు. ఎంతకీ ఇంటికి తిరిగి రాలేదు. విజయవాడకు వెళ్లారేమో అని కుమార్తె భావించింది. కానీ అతను ఇంట్లోనే ఫోన్ వదిలి వెళ్లిపోయాడు. సమీప బంధువులు, సన్నిహితుల వద్ద అతని ఆచూకీ కోసం తీవ్రంగా గాలించారు. కానీ అతని ఆచూకీ తెలియకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్ర యించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సాయికృష్ణ తెలిపారు.

వర్షాకాలం దృష్ట్యా

ముందస్తు చర్యలు చేపట్టాలి

బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి

నవతెలంగాణ - హస్తినాపురం


రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో హస్తినాపురం డివిజన్ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని ఆరోపించారు. గత సంవత్సరం వచ్చిన వరదలకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. విద్యుత్ తీగలు భారీ చెట్ల మధ్యలో ఉండడం వలన వలన విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. డివిజన్‌లో ప్రభుత్వ సేవలు కొన్ని కాలనీలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న పలు కాలనీలకు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని, మ్యాన్ హోల్స్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డివిజన్ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



నవతెలంగాణ - చైతన్యపురి

గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ శాఖ సీఐ శ్రీనివాస రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రాచలంలో గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్న ప్రేమ్ కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు ఆ గంజాయిని బాలాపూర్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి 1.4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గస్తీలో ఎస్సైలు ఫయాజ్, కృష్ణయ్యగౌడ్, రవి, వెంకట్, నర్సింహారావు, సరూర్ నగర్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



పేరుకుపోతున్న చెత్త

నవతెలంగాణ - మలక్‌పేట్

అక్బర్ బాగ్ చౌరస్తాలో మూడు, నాలుగు రోజుల నుండి చెత్త తొలగించకపోవడంతో పేరుకుపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో దుర్వాసన, దోమలు ఎక్కువ అవుతున్నాయని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీ నందు నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి శుక్రవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితమే ఇక్కడ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందుకే సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు రఫీ, ప్రజ్ఞ, గుంటి జంగయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యంజాల సుధాకర్, జనరల్ సెక్రెటరీ రామావత్ రవి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, సలహాదారులు గోపినాయక్, శోభమ్మ, హనుమంతు, నారాయణ, జాయింట్ సెక్రటరీ యాదగిరి, దేవేందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి



• మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేటి సమాజంలో చదువుకున్న యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో వృత్తి వ్యాపార రంగంలో రాణించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో హైదరాబాదీ టీ హౌస్‌ను శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో రాణిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయంగా వృత్తి ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, కుమార్, టీ హౌస్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

భీమా నాయక్ సేవలు మరువలేనివి



• జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్

నవతెలంగాణ - చైతన్యపురి

అపార్ట్మెంట్స్ వాచ్మెన్‌గా పనిచేస్తూ వారి సమస్యలపై సీఐటీయూ అండతో పోరాటాలు చేసిన, వాచ్మెన్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ భీమా నాయక్ సేవలు మరువలేనివని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. చైతన్యపురిలోని సీఐటీయూ పార్టీ కార్యాలయంలో సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాప సభకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరూర్ నగర్ కేంద్రంగా అపార్ట్మెంట్స్ వాచ్మెన్‌గా పని చేస్తూ వారి సమస్యలపైన ఎంతో కృషి చేశాడని కొనియాడారు. డ్రైవర్ నైపుణ్యం ఉండడంతో స్కూల్ బస్సు డ్రైవర్‌గా పనిచేశాడని, ఎక్కడ పని చేసినా సీఐటీయూ పద్ధతిలో కార్మికుల ఐక్యతకు కృషి చేశాడని గుర్తుచేశారు. కామ్రేడ్ డి భీమా నాయక్ అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌తో చిన్న వయసు(39)తో మనకు దూరం అవడం చాలా బాధాకరం అని అన్నారు.

సంతాప సభలో సరూర్ నగర్ సర్కిల్ సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, కామ్రేడ్ డి. భీమా నాయక్ భార్య క్రాంతి, పిల్లలు, కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జి చైతన్య, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లేష్, క్షవర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్, ప్రైవేట్ అపార్ట్మెంట్ వాచ్మెన్‌గా ఉన్న సభ్యులు స్వామి, బాబన్న, అంజన్న, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నుండి ముగ్గురు పోలీసులు బదిలీ

నవతెలంగాణ - హయత్ నగర్

ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత చేపట్టిన బదిలీల్లో భాగంగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులు బదిలీ అయ్యారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ విక్రం రెడ్డి నాగోల్ పోలీస్ స్టేషన్‌కు, హెడ్ కానిస్టేబుల్‌లు మన్మోహన్ సరూర్ నగర్‌కు, రామ్ చందర్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్లకు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం వారిని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎక్కడ ఉన్నా ప్రజల కోసం పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని సూచించారు. వారిని సన్మానించిన వారిలో ఎస్ఐలు లింగారెడ్డి, మధు, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.



ఘనంగా సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ మేడుకలు

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ గాయకుడు బాల కామేశ్వర రావు పాడిన అలనాటి ఘంటసాల పద్యాలు, పాటలు, ప్రముఖ నాట్య గురువు రేణుక ప్రభాకర్ శిష్య బృందం కూచిపూడి నాట్య అంశాల ప్రదర్శనతో సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ వేడుకలు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళా మందిరంలో శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ స్థాపక అధ్యక్షులు దేవసేన అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. సిద్ధేంద్ర ఆర్ట్స్ స్థాపించి నలభై ఏండ్లు గడిచాయనీ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాలలో కాక దేశంలో ఇతర ప్రాంతాలలో నిర్వహించామని తెలిపారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సైతం తమ సంస్థ కార్యక్రమానికి హాజరై అభినందించారని గుర్తు చేశారు. ముఖ్య అతిథిగా ప్రముఖ అధ్యాత్మిక వక్త బంగారయ్య శర్మ పాల్గొని మాట్లాడుతూ..కూచిపూడి నాట్య ప్రక్రియకు అద్యుడైన సిద్ధేంద్రు యోగి పేరిట సంస్థను స్థాపించి ఓన్ మాన్ ఆర్మీగా నిర్వహిస్తున్న దేవసేన మంచి వక్త కళా ప్రియురాలు అని కొనియాడారు.



వేటూరి ప్రభాకర శాస్త్రి

తెలుగు జాతికి శాశ్వత సాహిత్య సంపద అందించారు

- రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత డిప్యూటీ సెక్రెటరీ దేవీ ప్రసాద్



నవతెలంగాణ-కల్చరల్

సంస్కృత ఆంధ్ర భాషల్లో సమ పాండిటీ ప్రతిభ గల వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు జాతికి శాశ్వత సాహిత్య సంపద అందించారని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత డిప్యూటీ సెక్రెటరీ దేవీ ప్రసాద్ అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని లలిత కళా వేదికపై ఎందరో మహానుభావులు మధుర స్మృతులులో భాగంగా విఖ్యాత పండితులు వేటూరి ప్రభాకర శాస్త్రి సంస్మరణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవీ ప్రసాద్ మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసిన మహనీయులను చరిత్రలో మరుగు పడకుండా వారి జయంతి, సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విశ్వవిద్యాలయాలు లేదా సాహిత్య అకాడమీలు చేయాల్సిన పనిని గానసభ చేస్తూ నేటి తరాలకు అందించడం ముదావహం అన్నారు. ప్రముఖ గాయకుడు త్రినాథరావు మాట్లాడుతూ.. అన్నమయ్య కీర్తనల తాళ పత్రాల నుంచి పరిష్కృతం చేసిన ప్రభాకర శాస్త్రి చిన్న వయస్సులోనే అవధాన విద్యలో ప్రావీణ్యత పొందారని వివరించారు. రచయిత్రి కేతవరపు రాజ్యశ్రీ మాట్లాడుతూ.. తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్కను వెలుగు లోకి తెచ్చిన ప్రభాకర శాస్త్రి బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవను సమాజానికి తెలిపారని అన్నారు. అయన కవి పరిశోధకుడు వ్యాసకర్త తదితర సహితీ ప్రక్రియలో ప్రజ్ఞాశాలి అన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి ఎందరో మహానుభావుల స్మరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని

ముజీబ్ హుసేనీకి వినతి



నవతెలంగాణ- సిటీ బ్యూరో

జీఓ నెంబర్ 317తో ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని టీఎన్జీవో పాఠశాల విద్యాశాఖ టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుసేనీని కోరారు. ఈ మేరకు శుక్రవారం యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి ప్రేమ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం నాంపల్లిలోని కార్యాలయంలో ముజీబ్ హుసేనీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెంబర్ 317తో పాఠశాల విద్యాశాఖలో జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండ్ల సీనియార్టీని కాపాడాలని, తెలంగాణ మిడ్ డే మీల్స్‌లో 10 ఏడీ, 10 సూపరింటెండెంట్లు, 20 సీనియర్ అసిస్టెంట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖీద్, బీ రవి, రుగేష్, జయంతి, ప్రియాదేవ్ ఠాకూర్, ముజాహిద్ అలీ, సుదర్శన్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లను తొలగించొద్దు

- సీఐటీయూ సంఘం మండల కన్వీనర్ బుట్టి బాల్ రాజు
- కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆశా వర్కర్లు నిరసన

నవతెలంగాణ-కందుకూరు

పరీక్షల పేరుతో 20 ఏండ్ల నుండి పనిచేస్తు న్న ఆశా వర్కర్లను తొలగించవద్దనీ సీఐటీయూ సంఘం మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు ప్రభుత్వం నిర్వహించే పరీక్ష రద్దు చేసి 20 ఏండ్లుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లను య థావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని గౌరవ వేతనాలతో ఆశావర్కర్లు కు టుంబాలను పోషిస్తున్నారని అన్నారు. ఆశా వర్క ర్లు కరోనా సమయంలో ఎన్నో సేవలు అందిం చారని గుర్తు చేశారు. బీపీ, షుగర్, థైరాయిడ్, జ్వరం, మలేరియా వంటి అనేక రోగాలకు ఇంటిం టికి తిరుగుతూ ప్రజలకు మందులు ఇచ్చి ఆరో గ్యాన్ని కాపాడారని కొనియాడారు.

IN THE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY.

O.S.NO. 1086 OF 2023

Between:
VadlaSanthosha & another, ...Plaintiffs.
AND
VadlaMurahari & others, ...Defendants.

To,
1. Jagadish Singh Malhotra S/o late Harnam Malhotra, Aged: 92 years, Occ: Business, R/oH.No: 8-2-608/M/3, Road No.10, Banjara Hills, Hyderabad. (D 5)
2. Police Sreedhar Reddy S/o Bujangareddy, Aged: 42 years, Occ: Agriculture R/o Devarampally Village& Post, Mominpet Mandal, Vikarabad District. (D 6)
3. Abdul Suboor Khan S/o Abdul Rasheed Khan, Aged: 42 years, Occ: Business R/o H.No. 3-6-119, Himayath Nagar, Hyd. (D7)
8. Koppuravuri Venkata Ramana Prasad S/o Gopa Subba Rao, Aged: 47 years, Occ: Doctor, R/o H.No: 84, Ambience Forte, Attapur, MahdipatnamRingh Road, Hyderabad. (D 8)
9. M/s Crystal Dewllings Pvt., Ltd., regd.Office at H.No.8-2-608/1/3, 3rd Floor, Road No.10, Banjara Hillsa, Hyderabad, Rep. by its Managing Director Surat Singh Malhotra S/o Jagadish Singh Malhotra, Aged: 69 years, Occ: Business, R/o H.No.8-2-608/M/3, Road No.10, Banjara Hills, Hyderabad. (D 9)

WHERE AS the plaintiffs has filed the above suit for partition and seprate possession in respect of the suit schedule property against you and others. The said suit is posted to 25-06-2024 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
M.DHANRAJ,
Advocate,
Sangareddy.
Cell: 9440046573.

BEFORE THE HON'BLE APPELLATE AUTHORITY UNDER SECTION 7(7) OF THE PAYMENT OF GRATUITY ACT, 1972 AND DY.COMMISSIONER OF LABOUR, R.R.DIST, AT : HYDERABAD
P.G.A.No. 1 of 2023
AND
P.G.A.No. 2 of 2023

Between:
Mr.Jaydeep Das, s/o. Maniklal Das, Balaji Nilayam, H.No.1-60/30/96/136, Anjaiah Nagar, Gachibowli, Hyderabad - 500 032 - P.G.A.NO.1 OF 2023
Mr.Sanjay Nasker, s/o.Amullya Naskar, Aged about 37 Years, H.No.8-2-269/19/545, Indiranagar, Banjara Hills, Hyderabad 500 034 - P.G.A.NO.2 OF 2023 ....Appellants
and
1.M/s.DQ Entertainment (International) Ltd., Represented by its Managing Director DLF Cybercity, Block-3, Ground Floor, Plot No129-132, APHB Colony, Cachibowli, R.R.District, Hyderabad - 500 019
2. The General Manager, M/s.DQ Entertainment (International) Ltd., #644, Aurora Colony, Road No.3, Banjara Hills, Hyderabad 500 034 ...Opposite Parties

To
M/s.DQ Entertainment (International) Ltd., Represented by its Managing Director And General Manager

Take notice that the above named Petitioners has filed the above two P.G Appeals praying for gratuity amount together with interest as per the claim of the appellants, before the above Hon'ble Appellate Authority under PG Act cum Dy.Commissioner of Labour and the said P.G.A.No.01 of 2023 & P.G.A.No.02 of 2023 are posted to 11/06/2024 at 03-00 P.M. for your appearance. You are directed to appear before the Appellate Authority either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF DY.COMMISSIONER OF LABOUR, R.R. DIST)
Sd/-
K.V.R.Chowdary &
K. Pavan Kumar
Advocates,
Flat no. 102, Rajeswari Castle, 1-10-186, Ashoknagar, Hyd-500020

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No.381 of 2024

BETWEEN:
Ankathi Somamma & 4 others ....Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar Mandal & all Concerned ...Defendants

NOTICE

That the above named Plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Ankathi Venkataiah who died intestate on 27-10-2000 due to ill-health by leaving behind the Plaintiffs as his legal heirs and successors to succeed his estate against you and another and the said suit is posted on 18-06-2024 for objections if any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble I Junior Civil Judge cum XIV Addl.Metropolitan Magistrate, Ranga Reddy District, at Hayathnagar **on 18-06-2024 at 10:30 am** either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that piece and parcel of the land bearing Plot No.144, admeasuring 200.Sq.yards or 167.23 sq.Mtrs., in Sy.Nos.501 & 502/A, situated at Turkayamjal Village, Hayathnagar Revenue Mandal, Under Ragannaguda Grampancha yat, Ranga Reddy District and is bounded by:
North : 25' Wide Road;
South : Plot No.131;
East : Plot No.145;
West : Plot No.143;

(BY ORDER OF THE COURT)
VENKATESWAR RAO PUJARI
Advocate
Ph No. 9948480899
Counsel for the Plaintiff

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE.NO:326 OF 2022
BETWEEN:
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2ndFloorGayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S-500097., rep by its Authorised Signatory Sri.Moguthala Mahendar.PGL-01R-26. ...OPPONENTS.
VERSUS
1.Md.Mahaboob, S/o.Md.Badesab aged 71yrs, R/o.H.No.3-45, Shabad Village &Mandal, Rangareddy District-509217., Occ:Pensioner.
2.Raisa Kausar, W/o.Md.Mahaboob, aged 50 yrs, R/o.H.No.3-45 Shabad Village & Mandal, Ranga Reddy District-509217., Occ:House Wife.
3.Mohammed Mujeeb Firdousi, S/o.Md.Mahaboob, aged 30 yrs, R/o.H.No.3-45, Shabad Village & Mandal, Ranga Reddy District-509217., Occ: Business.
4.Mohammed Osman, S/o.Md. Ghouse, aged 40yrs, R/o.H.No.5-66, Near Old SBI Bank, Shabad, Ranga Reddy District-509217.,
5.Ramesh Ponemoni, S/o.Late. P.Lingaiah, aged 44yrs, R/o.H.No. 10-10, Kummariguda, Shabad, Ranga Reddy District-509217., Occ: Business. ...DISPUTANT

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.7,66,054-00 the same is posted to **Date:23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.1553 OF 2022
Between:
M/s.Aishwarya Developers Rep.by its Managing Partners.
1.Sri.Rahul Sharma
2.Sri.Anil Agarwal ...Plaintiffs
AND
K.V.Srinivas Rao &others ...Defendants

To
1.K.V.Srinivas Rao S/oAnjaneyulu Aged about 56yrs, Occ:Business, R/o.Plot No.141, Nava Nirman Nagar, Opp: 95A, Journalist Colony, Jubliee Hills,Hyd-500032.
2.D.V.Sai Ram S/o D.V.Rangaiah, Aged about 53yrs, Occ: Business, R/o.H.No.143, Vasavi Nagar, Secunderabad. ...Defendant No.1& 2

Please take Notice that, the Plaintiffs have filed the above Suit for Declaration to Declare Registered Sale Deed Doct. No.5047/2022 Dt:07-05-2022 as null and void and not binding on the plaintiffs and perpetual injunction in respect of suit schedule A & B properties against both of you and another and the said case is posted **on 20-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 20-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR PRESENT SRI. G.STHITA PRAJNA, MBA, LL.M., RANGA REDDY DISTRICT AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY:RANGA REDDY DIST.
DISPUTE.NO:324 OF 2022
BETWEEN:
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2nd Floor Gaya thri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory Sri. Moguthala Mahendar.PGL-02S-27 ...DISPUTANT
VERSUS
1.G.Naveen, S/o.G.Ramakrishna Rao, aged 39 years, R/o.H.No.16-1-524/4, Beside, Sai Nursing Home, Saidabad, Hyd-500059., Occ: Technical Officer 'A', Emp ID:T11654, O/o.DMRL, DRDO, Kanchanbagh, Hyd-500058.
2.E.Durga Rao, S/o.E Somaiah, aged 53yrs, R/o.H.No.16-2-836/2/5/12, Flat No.301, Land Mark Apartments, Saidabad, Hyd-500059., O/o.Technical Officer 'C',Emp ID: T10332, O/o.DMRL DRDO, Kanchanbagh, Hyd-500058.
3.P.Ramdas, S/o.P.Shivaiah, aged 57yrs, R/o.H.No.1-1-302/52, Aditya Nagar, ECIL Post Kapra, Medchal-Malkajgiri Dist Ts-500062., Occ:Technical Officer, Emp ID:T11700, O/o.DMRL, DRDO Kanchanbagh, Hyd-500058.,
4.Lingala Lakshmi, S/o.L.Lingaiah aged 56yrs, R/o.H.No.B-41/15, Lab Qtrs Kanchanbagh, Hyd-500058., Occ:A.M.S-III/B, Emp ID: 72090, O/o.DMRL,DRDO Kanchan bagh, Hyd-500058.
5.B.Naring Rao, S/o.B.Narsimha, aged 57yrs, R/o.H.No.13-4-721, Sabji Mandi Karman, Asif Nagar Near Water Tank, Hyd-500067., Occ:Technical Officer 'A', Emp ID: T11654, DMRL, DRDO Kanchan bagh, Hyderabad-500058. ...OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.10,02,697-00 the same is posted to **Date:23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

PUBLIC NOTICE

The general public is hereby informed that my client **Sangi Srinivas, S/o. Chukkaiah,** R/o. H.No. 1-63, Gundala Village, Chevella Mandal, R.R.District, is intending change his son's name as SANGI HEMANTH to SANGI HIMANSH who was born on 08-03-2017. If anyone has any objections for the above said purpose, they may contact me within 7 days from the date of publication of this notice. Inspite of this notice if no objections are received, my client will proceed to change his son's name as SANGI HIMANSH instead of SANGI HEMANTH.
Hence, this public notice

A. SRIDHAR
Advocate.
Union Bank of India Building, P.S.Complex, 1st Floor, Moinabad, R.R.District-501 504.
Cell No. 8977793417.

BEFORE THE HON'BLE APPELLATE AUTHORITY UNDER SECTION 53 OF T.S.E. ACT 1988 AND DY.COMMISSIONER OF LABOUR, R.R.DIST, AT: HYDERABAD
S.A.No. 2 of 2023

Between:
Mr.Jaydeep Das, s/o. Maniklal Das, Balaji Nilayam, H.No.1-60/30/96/136, Anjaiah Nagar, Gachibowli, Hyderabad 500 032 ....Appellant
and
1. M/s.DQ Entertainment (International) Ltd., Represented by its Managing Director DLF Cybercity, Block-3, Ground Floor, Plot No129-132, APHB Colony, Cachibowli, R.R.District, Hyderabad 500 019
2. The General Manager, M/s.DQ Entertainment (International) Ltd., #644, Aurora Colony, Road No.3, Banjara Hills, Hyderabad 500 034 ...Opposite Parties

To
M/s.DQ Entertainment (International) Ltd., Represented by its Managing Director And General Manager

Take notice that the above named Petitioner has filed the above SHOPS APPEAL praying for legal dues as per the claim of the appellant, before the above Hon'ble Appellate Authority under Section 53 of TSE Act cum Dy. Commissioner of Labour, Ranga Reddy and the said S.A.No.02 of 2023 is posted to 11/06/2024 at 03-00 P.M. for your appearance. You are directed to appear before the said Appellate Authority either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF DY.COMMISSIONER OF LABOUR, R.R. DIST)
Sd/-
K.V.R.Chowdary
K.Pavan Kumar
Advocates,
Flat no. 102, Rajeswari Castle, 1-10-186, Ashoknagar, Hyd-500020

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE.NO: 759OF 2021
BETWEEN:
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2nd Floor Gaya thri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory Sri.Mogu thala Mahendar. PGT-05J-42 ...DISPUTANT
VERSUS
1.Nenavath Vanitha, D/o.Parubai, 31yrs, Occ: Business.R/o.Flat No:101, Ground Floor, Vijaya Sree Apts, Kundana Towers, Mayur Marg,Opp:Heritage Market, Begum pet, Hyderabad, Ts-500016.,
2.Nenavath Ramesh Singh, S/o. N Jagannath Sing, aged 56 yrs, R/o.H.No.7-1-632/175, Bapu Nagar, Sanjeeva Reddy Nagar, Near Andhra Bank Lane, Hyd, TS-500038., Occ: Lab Technician, Emp. No:2505587, Dr.BRKR Govt of Ayurvedic College/Hospital, Erragadda, Hyderabad-500018.
3.Nenavath Umesh, S/o.N.Jaga nnath Sing, aged 41yrs, R/o.Plot No.1, Venkatadri Nagar, Beside Indian Oil Petrol Bunk Lane, Nagaram, Medchal-Malkajgiri Dist-500083., Occ:WA/A, Emp No.7520, O/o.NFC, Main Road, ECIL, Moula- Ali, Hyd-500062.
4.Bondhe Laxman, S/o.Narsaiah, aged 45yrs, R/o.H.No.2-56/33/11/36, Plot NO.36, Sai Nagar, Ayya ppa Society, Road Madhapur, Ts-500081., Occ: NSS, Business Services, Emp No:8, Olo.Flat No 203, H No.4-35-530, Venkaiah Residency, Madhavaram Nagar Colony, Kukatpally, Hyd TS-72..
5.Sangeetha Kannan, W/o.S. Kannan, aged 40yrs, R/o.Flat No:101, Ground Floor, Vijaya Sree Apts, Kundana Towers, Mayur Marg, Opp: Heritage Market, Begumpet, Hyderabad,Ts.16 ...OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.3,74,395-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146

NOTICE

I, **MOLAGAVALLI GOPAL,** S/o. **MOLAGAVALLI NARAYANAPPA,** age 55 years, R/o Plot No.101, Patwari Enclave, IDPL Colony, Balanagar, Medchal - Malkajgiri District, TS , hereby solemnly affirm & state an oath that
1. That my name was mentioned in the documents as follows:
   a) That in my S.S.C Certificate my name is mentioned as **BELAGANTI GOPAL.**
   b) That in my Aadhar Card, Pan Card, Voter ID, Driving License my name is mentioned as **MOLAGAVALLI GOPAL.**
2. That I hereby declare **BELAGANTI GOPAL & MOLAGAVALLI GOPAL** is one and the same person and belong to me only.

CHANGE OF NAME

I, **GAMPA VARUN,** S/o. Gampa Parameshwar and Kotha Krishnaveni, aged about 28 years old, residing at Flat no: 709, Manjeera Trinity Homes, 3rd Phase, KPHB Colony, Kukatpally, Medchal, Hyderabad, Telangana State-500085, do hereby declare that my mother's name in my passport "Gampa Krishnaveni" (old name) have changed to "**Kotha Krishnaveni**" (new name) for all future purposes.

CAUTION NOTICE

General Public is hereby informed that my clients **Mr.V.T.Nagaraj, V.T Parmesh waran & Mrs.Gyana children of Late.K.V.Thandava Murthy** R/o.H.No: 1-19-22, Kotha Basthi, Venkatapuram, Secunderabad Telangana - 500015, are the living legal heirs of Late. K.V.Thandava Murthy and they have their respective shares in H.no 13/18 (old) and 19-22 (new) residential house Situated at Venkatapuram, Kotha Basthi, Secunderabad, 500015, and bounded as follows:
North by: House belongs to Gundu Swamy, **South by:**Open Plot,**East by:** Lane, **West by:**Road
And the general public hereby informed/cautioned that without my clients knowledge any document executed by third parties without any right act on behalf of my clients and anybody entering into any transaction of any nature i.e. Sale, Gift, Lease, Mortgage, Trust possession, Development Agreement under any agreement in respect of the above said property shall not get any right, title and claim thereon as, my client has every right over the property being legal heirs of Late. K.V Thandava Murthy and as such any transaction entered with above said property without knowledge of my clients with any 3rd parties shall not be binding on my clients and any transaction entered with any 3rd Parties with support of any fabricated or Sham documents executed by them in respect of the above mentioned property there upon such transaction shall be done at their own risk for which my clients is nowhere responsible and such transaction will not be binding on my clients. And any document executed without my clients knowledge they being party to the same shall stand null and void.

Sd/-
D.J.PRATHIBHA
ADVOCTE
H.No.8-5-142, Road No: 3, Mallikarjuna Colony, Old Bowenpally, Secunderabad-500011
Cell: 9949125435

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR PRESENT SRI. G.STHITA PRAJNA, MBA, LL.M., AT:PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST. RANGA REDDY DISTRICT
DISPUTE.NO:323OF 2022
BETWEEN:
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2ndFloorGayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S-500097., rep by its Authorised SignatorySri.MoguthalaMahendar. PGL-03S-1 .....DISPUTANT
VERSUS
1.Yeddula Srinivas Reddy, S/o. Y.Sai Reddy, aged 44 yrs, R/o.H. No. 2-20-6/14/1, Chilka Nagar, Uppal, Hyd-500039., Occ:Busines M/s.Balaji Pest Control.,
2.Dhureddy Madhava Reddy, S/o. D.Yadi Reddy. 36 years, R/o.H. No.2-20-6/14/1, Chilka Nagar, Uppal, Hyd-500039,Occ:Business M/s.Mani Milk Agency.,
3.C.Padma, W/o.M.Venkat Reddy, aged 49yrs, R/o.H.No.1-29/6, Sanjay Nagar, Behind Khadi Bandar Shop, Malkajgiri, Hyd-500047.,Occ: Junior Executive, Emp No.1020870, O/o.Appollo Hospitals., 9-1-87/1, (23,29/1), Adj to Key's High School, St Johns Road Secunderabad-500003.
4.C.Venkat Reddy, S/o.C.Chaya Reddy, aged 56 years, R/o.H.No. 1-75/5/1/134, Sri Sai Ram Nagar, Bayannaguda, Narapally, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist-500092., Occ:Teacher, Emp No.28312, O/o. Kendriya Vidyalaya, Picket,
5.M.Venkat Reddy, S/o.M.Sathi Reddy, aged 55 years, R/o.H.No. 1-29/6, Sanjay Nagar, Behind Khadi Bandar Shop, Malkajgiri, Hyd-500047., Occ:Tech-I, Emp No.24890190324, O/o.South Central Railway, Secunderabad.
6.Y.Vinitha, W/o.Yeddula Srinivas Reddy, aged 38yrs, R/o.H.No.2-20-6/14/1, Chilka Nagar, Uppal, Hyd-500039 ....OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.17,77,412-00 the same is posted to **Date:23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.1568 OF 2022
Between:
M/s.Aishwarya Developers Rep.by its Managing Partners.
1.Sri.Rahul Sharma
2.Sri.Anil Agarwal ...Plaintiffs
AND
K.V.Srinivas Rao & others ...Defendants

To
K.V.Srinivas Rao S/o Anjaneyulu, Aged about 56yrs, Occ: Business, R/o.Plot No.141, Nava Nirman Nagar, Opp: 95A, Journalist Colony, Jubliee Hills, Hyd-500032 ...Defendant No.1

Please take Notice that, the Plaintiffs have filed the above Suit for Declaration to Declare Registered Sale Deed Doct.No.5048/2022 Dt:07-05-2022 as null and void and not binding on the plaintiffs and perpetual injunction in respect of suit schedule A & B properties against you and others the said case is posted **on 20-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 20-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.1452 OF 2022
Between:
M/s.Aishwarya Developers Rep. by its Managing Partners.
1.Sri.Rahul Sharma
2.Sri.Anil Agarwal ...Plaintiffs
AND
K.V.Srinivas Rao & others ...Defendants

To
K.V.Srinivas Rao S/o Anjaneyulu, Aged about 56yrs, Occ: Business, R/o.Plot No.141, Nava Nirman Nagar, Opp: 95A, Journalist Colony, Jubliee Hills,Hyd-500032. ...Defendant No.1

Please take Notice that, the Plaintiffs have filed the above Suit for Declaration to Declare Registered Sale Deed Doct.No.5046/2022 Dt:07-05-2022 as null and void and not binding on the plaintiffs and perpetual injunction in respect of suit schedule A & B properties against you and others the said case is posted **on 20-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 20-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE.NO: 328 OF 2022
BETWEEN:
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2ndFloorGayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S.-500097., rep by itsAuthorised Signatory Sri.Moguthala Mahendar. PGT-05P-16 ...DISPUTANT
VERSUS
1.Janga VenuGopal,S/o.J.Mallesha ged40yrs, R/o.H.No.14-135, Mirzalguda, Malkajgiri, Medchal-Malkajgiri District-500047.
2.Nalla Bhoomaiah, S/o.N.Ganga ram, aged 56yrs, R/o.H.No.5-83, Mohan Rao Peta, Korutla Mandal, Karimnagar Dist, Ts-505453., Occ:Gazetted Head Master, Emp No.1524152, O/o.Govt. High School, Koratla, Jagityal District.
3.Siripuram Chandra Mouli, S/o, S.Rajaiah, aged 52yrs, R/o.H.No. 8-4-90/A, Near LIC Office,Ponakal Sircilla District Ts-505301., Occ: S.G.T Teacher, Emp No.1322580, O/o M.P.P School, Goganaik Thanda, Kubeer Mandal, Nirmal District-504103.
4.N.Rajanna, S/o.N Gajja Mallu, aged 52yrs, R/o.H No.9-157, Flat No:201, Satya Prabha Residency, Dayand Nagar, Malkajgiri, Hyd-500017., Occ:Points man Emp No.2421A040043, (OPTI), Central Hospital, Lallaguda, Secundera bad-500017.
5.S.Bhaskar, S/o.S.Pochaiah, aged 44yrs, R/o.Flat No:301, H.No-14-137/A/D, Anand Villa Aprt, Mirzalguda, Malkajgiri, Secunderabad-500047., Occ:I-Technician Gr-III, Emp No. 24812060020, O/o.South Centrail Ralway, Mechanical Dept., Carriage Work Shops, Lallaguda, Secunderabad-500017.
6.J.Anjamma, W/o.J.Mallesh, aged 62yrs, R/o.R/o.H.No.14-135, Mirzalguda, Malkajgiri, Medchal-Malkajgiri District-500047. ...OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.6,98,503-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE HON'BLE XXVII ADDITIONAL CHIEF JUDGE: CCC AT: SECUNDERABAD
A.S.NO.5 OF 2024
Between:
1.B.Shiva Jyothi aneka others
2.G.Lalithamba
3.Kameshwara Rao Buduri ...Appellants
And
1)The Tehsildar/Mandal Revenue Officer, Trimulgherry, Secunderabad.
2)All Concerned ...Respondents

To,
All Concerned
Please take the notice that the above Appellants B. Shiva Jyothi and 2 others filed the above Appeal as they are the Legal Heirs of Late. B. Shiva Parvathi, W/o Late. VBL Buduri, you are hereby summoned to appear before this Hon'ble Court in- person or through an advocate **on 20-06-2024 at 10.30 a.m.** to answer the same, failing which, the case will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
B.RAMASUBRAMANYAM
Y.LAKSHMI NARAYANA
ADVOCATES
PLOT NO.17/1, STATE BANK COLONY, NEAR KRISHNAPURI COLONY, WEST MARRED PALLY, SECUNDERABAD-26.
CELL: 7799322221, 8639002548,

IN THE COURT OF THE HON'BLE MACT CUM I ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT: KHAMMAM
M.V.O.P.NO.34/2023
Between:
Esala Eswaramma Padma @ Padma ...Claim Petitioner
And
Atla Bapu and 2 others ...Respondents

NOTICE

To,
Respondent No.2:
Potluri Venkata Kartheek, S/o. Gopala Rao, Occupation : Owner of Tipper Bearing No.TS 08 UE 0360, R/o.Plot no.209 to 218, Ghanpur Village and Mandal, Medchal Malkajgiri District.

Kindly take Notice that In the above Hon'ble Court, the claim petitioner has filed the above case against you for the grant of compensation on account of the death of her son in a motor accident. That the above case is posted for your appearance **on 12-06-2024 at 10:30 A.M.** As such you may appear personally or through your Counsel without fail, otherwise the Hon'ble court will pass appropriate orders in your absence.

//By order of the Hon'ble court//
Sk.Latheef
Md.Parvez, R.N.Swamy
Advocates
Khammam, Ph:9700683404

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G.STHITA PRAJNA, MBA, LL.M., AT:PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE.NO: 327 OF 2022
BETWEEN:
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2ndFloorGayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S-500097., rep by its Authorised SignatorySri.MoguthalaMahendar. PGS-05P-22 ...DISPUTANT
VERSUS
1.Praveen Kumar, S/o.J Francis Xavier, aged 37yrs, R/o.H.No.20-258/1, Indira Nagar, Gajularama ram, Medchal-Malkajgiri Dist-500055.
2.Bojjagani Ramesh, S/o. B.Niranjan, aged 39yrs, R/o.H.No. 11-21-666, NTR Nagar, Saroor Nagar, L.B Nagar, R R Dist-500074., Occ: SGT Teacher, Emp No. 1716294, O/o.U.P.S. Pomalapally, Keshampet Mandal, RangaReddy Dist-509216.
3.Ballari Srinivasulu, S/o. B.Krishnaiah, aged 42yrs, R/o.H. No.6-10/2, Plot No.25NP, Ayodya Nagar, Balapur X Road, Meerpet Ranga Reddy Dist-500097., Occ: School Asst Teacher, Emp No.1732222, O/o.U.P.SSarvareddypally, Vangoor Mandal, Nagarkarnool Dist-509349.
4.Galeti Indira Gandhi, W/o. N.Prabhakar, aged 54 yrs, R/o.H. No.1-123, SC Hostel Back Side, Lingala Villege & Mandal, Nagar karnool Dist-509401., Occ:LFL Head Master, Emp No:1716242, O/o.TWPS Mannanoor, Amrabad Mandal, Nagarkarnool Dist-509 201.
5.Itikalar Kiran Kumar, S/o. I.Ramesh, aged 40yrs, R/o.H.No. 16-331 Sri Sri Homes, Hanuman Nagar, Almasguda, Ranga Reddy District-500058., Occ: SGT Teacher, Emp No:1736252, O/o. MPPS Chinna Revalli, Mahaboob nagar Dist Ts-509202.
6.Itikalar Srilatha, W/o.Praveen Kumar, aged R/o.H.No.20-258/1, Indira Nagar, Gajularamaram, Medchal-MalkajgiriDist-500055. ....OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.7,20,431-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146

బిజినెస్

ఎనిమిదో'సారీ' వడ్డీ రేట్లు యథాతథం

న్యూఢిల్లీ : అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోరుకుంటున్న రుణ గ్రహీతలకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరోసారి నిరాశనే మిగిల్చింది. వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. గతంలో 2023 ఫిబ్రవరిలో చివరిసారి రెపో రేటును మార్చింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపీసీ) భేటీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడుతూ.. రెపో రేటు 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రెపో రేటును యథాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపిసి సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఓటు వేశారన్నారు. ఆర్‌బీఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య వరుసగా వడ్డీ రేట్లను పెంచింది. ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ప్రతీ సారి ఆశించిన వారికి భంగపాటే జరుగుతోంది

శాఖహారం 9 శాతం ప్రియం

- క్రిసిల్ రిపోర్ట్



న్యూఢిల్లీ: శాకహారం భోజనం మరింత ఖరీదు అయ్యింది. ఉల్లి, టమోటా, బంగాళ దుంపల రేట్లు పెరిగిపోవడం వల్ల గడిచిన ఏప్రిల్‌లో శాఖహార భోజనం ప్లేట్ 'వెజ్ థాలీ' వ్యయం 9 శాతం పెరిగిందని క్రిసిల్ ఎంఅండ్ఎ రీసెర్చ్ వెల్లడించింది. మరోవైపు చికెన్ రేట్లు తగ్గడం వల్ల మాంసహార ప్లేట్ ధర దిగివచ్చిందని పేర్కొంది. గతేడాది మేలో మాంసహార థాలీ ధర రూ.59.9గా ఉండగా.. గడిచిన నెలలో రూ.55.9కి తగ్గింది. బ్రాయిలర్ చికెన్ ధరలు 16 శాతం క్షీణించడంతో నాన్ వెజ్ థాలీ ధర తగ్గినట్లు నివేదిక తెలిపింది. క్రిసిల్ రిపోర్ట్ ప్రకారం..

రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్‌లతో కూడిన వెజ్ థాలీ ధర మే నెలలో నెలలో రూ.27.80కి పెరిగింది. గతేడాది ఇదే నెలలో పెరిగిన రూ.25.5తో పోలిస్తే ఎక్కువ. గడిచిన మే నెలలో టమాటా ధరలు 39 శాతం, బంగాళదుంపలు 41 శాతం, ఉల్లి ధరలు 43 శాతం పెరగడమే వెజ్‌థాలీ ధర పెరగుదలకు కారణం. బియ్యం, పప్పుల ధరలు కూడా వరుసగా 13 శాతం, 21 శాతం చొప్పున ఎగిశాయి. జీలకర్ర, మిర్చి, కూరగాయల నూనె ధరలు వరుసగా 37 శాతం, 25 శాతం, 8 శాతం తగ్గడం కొంత ఉపశమనం కలిగిందని నివేదిక పేర్కొంది.

డిస్నీ+ హాట్ స్టార్ డాల్బీ విజన్ స్పోర్ట్ లైవ్

నవతెలంగాణ - హైదరాబాద్

డిస్నీ+ హాట్ స్టార్ ప్రపంచంలో క్రికెట్కి, డాల్బీ విజన్ లైవ్ స్పోర్ట్స్ వేదిక మీద స్ట్రీమ్ చేసే మొదటి ప్లాట్ఫామ్ అయ్యింది. ఈ ఐసిసి పురుషులు టి20 వరల్డ్ కప్ 2024 అన్ని ఇండియా మ్యాచ్లు, సూపర్ 8 మ్యాచ్లు, సెమీఫైనల్స్, ఫైనల్స్ డాల్బీ విజన్లో డిస్నీ+ హాట్ స్టార్లో స్ట్రీమ్ అవుతున్నాయి. డిస్నీం హాట్ స్టార్ ప్రీమియం ఒక్కటే ఉన్న సబ్స్క్రయిబర్స్ ఈ టోర్నీని డాల్బీ విజన్లో లో అనుభూతి పొందగలరు. క్రికెట్ ఫ్యాన్స్ హృదయాన్ని మైమరిపించే అనుభవాన్ని పొందగలరు. డాల్బీ విజన్ చక్కని రంగులలో, కాంట్రాస్ట్ చూపులలో, ముఖ్య సమాచారంతో ఆట ముఖ్యమైన సందిగ్ధ సందర్భాలను అనుభవించగలరు. ఈ టి20 ప్రపంచ కప్ని వారి స్క్రీన్లపై మునుపెన్నడూ లేని విధంగా అనుభవించడానికి డాల్బీ విజన్ని పరిచయం చేయడం తమకు ఆనందంగా ఉందని డిస్నీం హాటార్ ఇంజినీరింగ్ హెడ్ ముకుంద్ ఆచార్య అన్నారు.

నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో లెగో ప్లేగ్రౌండ్

నవతెలంగాణ - హైదరాబాద్



ఈ వేసవిలో పిల్లలలో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో లెగో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే గ్రౌండ్ జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు తెరిచి ఉంటుంది. 5 నుంచి 14 ఏళ్ల పిల్లలందరికీ ఈ ప్లేగ్రౌండ్లోకి అవకాశం ఉంది. హైదరాబాద్ మాల్‌లో ఆడేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు వేసవి సెలవులు ఉత్తమ సమయం. ఆట అనేది కేవలం విశ్రాంతి కోసం మాత్రమే కాదు. ఇది ఒక సూపర్ పవర్. పిల్లలలో ఉత్సుకతను పెంచుతుంది. జీవితకాల అభ్యాస అనుభవాలను అందిస్తుంది. లెగో బ్రిక్స్ పిల్లలలో సృజనాత్మకతను పెంచుతుంది. సృష్టించడానికి, పునఃసృష్టించడానికి సరైన గేట్‌వే. ఈ ప్రక్రియ ద్వారా సమస్య పరిష్కారం, అవగాహన, చక్కటి నైపుణ్యాలను పిల్లలు నేర్చుకుంటారు.



పర్యావరణ దినోత్సవం నాడు గొప్ప మైలురాయిని సాధించిన ఎంజీ ఇండియా

నవతెలంగాణ - హైదరాబాద్

100 సంవత్సరాల వారసత్వంతో, బ్రిటీష్ ఆటోమొబైల్ బ్రాండ్, తమ వినూత్నమైన మరియు సుస్థిరమైన చొరవలకు కూడా పేరు పొందిన ఎంజీ (మొర్రిస్ గరాజ్స్), ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు పర్యావరణ రక్షణ కోసం భారతదేశంలో సాధించిన గొప్ప విజయం గురించి ప్రకటించింది. భారతదేశంలో తమ సర్వీస్ కేంద్రాల్లో గత అయిదేళ్లగా 1.72 లక్షల ఎంజీ వాహనాల రీపెయింటింగ్ ప్రక్రియల్లో నీటి-ఆధారిత పెయింట్స్ ను విలక్షణంగా వినియోగించడం ద్వారా, కంపెనీ 30,000 కేజీలకు పైగా వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ (వీఓసీలు) వాతావరణంలో విడుదల కాకుండా విజయవంతంగా కాపాడింది. ద్రవం ఆధారిత పెయింట్స్ 400 గ్రా వీవోసీలను విడుదల చేయడంతో పోల్చినప్పుడు నీటి ఆధారిత పెయింట్స్ కేవలం 10 గ్రా మాత్రమే విడుదల చేస్తాయి.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడిగా కామెరూన్ మాజీ ప్రధాని

ఐక్యరాజ్య సమితి : కామెరూన్ మాజీ ప్రధాని ఫిలెమాన్ యాంగ్‌ను ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ) 79వ సమావేశాలకు అధ్యక్షుడిగా గురువారం ఎన్నుకున్నారు. ఇప్పటివరకు 78వ యుఎన్‌జిఎ సెషన్‌కు నేతృత్వం వహించిన ట్రినిడాడ్ అండ్ టుబాగో అధ్యక్షుడు డెనిస్ ఫ్రాన్సిస్ స్థానంలో యాంగ్ బాధ్యతలు చేపట్టనున్నారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో సెప్టెంబరు 10న ఈ సమావేశాలు ప్రారంభమవుతాయి. "మన విభేదాలు, మన వైవిధ్యతను దాటి మనందరం శాంతిని పెంపొందించేందుకు కలిసికట్టుగా వ్యవహరించాలి. ఎక్కడా ఎలాంటి యుద్ధం జరగకుండా చూడాలి. ఐక్యతా స్ఫూర్తితో విపత్తులను నివారించాలి." అని ఎన్నికైన సందర్భంగా యాంగ్ పేర్కొన్నారు. బహుముఖ వాదాన్ని బలోపేతం చేయాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళి, సిద్ధాంతాలు, నిబంధనలకు ఇదే పునాదని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో తన పదవీకాలంలో వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు.

రష్యాలో నలుగురు భారత వైద్య విద్యార్థుల మృతి

- స్నేహితురాలిని కాపాడేయత్నంలో నదిలో మునక

మాస్కో : రష్యాలో వైద్య విద్యను అభ్యసించేందుకు వెళ్లి అనుకోని ప్రమాదంలో చిక్కుకొని భారత్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు నదిలో మునిగి చనిపోయారు. కేంద్ర విదేశాంగ శాఖ, మాస్కోలోని భారత దౌత్య కార్యాలయం శుక్రవారం వెల్లడించిన వివరాల ప్రకారం..మహారాష్ట్రలోని జలగావ్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఉన్న నోవ్‌గార్డ్ స్టేట్ యూనివర్సిటీలో వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ఇద్దరు అమ్మాయిలు, మరో ముగ్గురు అబ్బాయిలు. 18-20 ఏళ్ల మధ్య వయసున్న ఈ ఐదుగురు వర్సిటీకి సమీపంలోనే ఉన్న వోల్కోవ్ నదీ తీరానికి సరదాగా గడిపేందుకు వెళ్లారు. మిత్రులంతా ఆనందోత్సవాల్లో మునిగితేలుతున్నారు. ఇంతలోనే వారిలో ఒక అమ్మాయి నదీ తీరం నుంచి జలాల్లోకి వెళ్లగా ఆమె కొట్టుకుపోయారు. ఈ విషయాన్ని గమనించిన మిగిలిన నలుగురు విద్యార్థులు నదిలో కొట్టుకుపోతున్న స్నేహితురాలిని కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో మిగిలిన నలుగురు కూడా ఆమెతో పాటు నీట మునిగారు. విషయాన్ని గమనించిన స్థానికులు కూడా వారిని రక్షించేందుకు శక్తిమేరా ప్రయత్నించారు. ఒక అబ్బాయిని మాత్రం క్షేమంగా ఒడ్డుకు చేర్చగలిగారు. మిగిలిన నలుగురు అప్పటికే నీట మునిగిపోవడంతో ఊపిరాడక ప్రాణాలొదిలారు.

ఈ విషాద ఘటనపై సమాచారం అందుకున్న భారత దౌత్య కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. విద్యార్థుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. విద్యార్థుల మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి పంపించేందుకు రష్యా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని భారత రాయబార కార్యాలయ అధికారులు తెలిపారు. క్షేమంగా ఒడ్డుకు చేరిన అబ్బాయిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా కుదరదు

- హైకోర్టు తీర్పు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే ఆదివారం నిర్వహించబోయే గ్రూపు-1 ప్రిలిమ్స్ పరీక్షను వాయిదా వేయాలనే అప్పీల్ వ్యాజ్యాలను హైకోర్టు శుక్రవారం కొట్టేసింది. ఇదే అంశంపై దాఖలైన పిటిషన్లను నాలుగు రోజుల క్రితం సింగిల్ జడ్జి కొట్టివేయడాన్నిసవాల్ చేస్తూ గణేష్, భూక్యా భరత్ సమర్పించిన అప్పీళ్లను జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ డిస్మిస్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని అసిస్టెంట్ సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఆదివారం స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నారనీ, కాబట్టి ప్రిలిమ్స్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల వాదనను తిరస్కరించింది. 4.03 లక్షల మంది పరీక్ష రాసేందుకు టీజీపీఎస్సీ ఏర్పాటు చేసిన క్రమంలో పరీక్షను వాయిదా వేయలేమని తీర్పు చెప్పింది.

బీఆర్ఎస్ నేత షకీల్‌కు వెసులబాటు

బియ్యం అక్రమ నిల్వలు, వాటి మాయంపై సివిల్ సప్లయ్స్ శాఖ ఫిర్యాదు మేరకు బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్‌పై నిజామాబాద్ జిల్లా కోటగిరి పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు పేరుతో తనను పోలీసులు వేధిస్తున్నారని పేర్కొంటూ షకీల్ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు. ఏడేళ్లలోపు శిక్షలు పడే సెక్షన్లతో షకీల్‌పై కేసులు నమోదు అయ్యాయనీ, ఇలాంటి కేసుల్లో సీఆర్ పీసీ సెక్షన్ 41ఎ నోటీసు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తు చేశారు. షకీల్‌కు 41ఎ నోటీసు ఇచ్చి కేసు విచారించాలని పోలీసులను ఆదేశించారు. విచారణను ఈనెల 21కి వాయిదా వేశారు.

ప్రభుత్వానికి నోటీసులు

మత్స్యకార సంఘ సొసైటీ రాష్ట్ర చైర్మెన్ నియామకాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పశు సంవర్ధకశాఖ, వ్యవసాయాశాఖ ముఖ్యకార్యదర్శులకు, మత్స్యశాఖ ఎండీ, సహకార సంఘాల కమిషనర్, సహకార సంఘాల సమాఖ్య జీఎమ్‌లను ఆదేశించింది. జిల్లా సొసైటీలకు ఎన్నికలు పూర్తి కాకుండా ఆయా సొసైటీలకు ఎన్నికైన వారితో కాకుండా రాష్ట్ర సొసైటీ చైర్మెన్‌గా బెస్త వర్గానికి చెందిన సాయికుమార్‌ను ప్రభుత్వం నియమించడాన్ని సవాల్ చేసిన పిటిషన్లపై విచారణను ఈనెల 21కి వాయిదా వేసింది.

రేవంత్‌రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలు : ఎన్వీ సుభాష్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జి ఎన్వీ సుభాష్ తెలిపారు. ఎంపీ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండం అన్న ఆయన ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రేవంత్ సొంత జిల్లా, ఇన్‌చార్జిగా ఉన్న చేవెళ్ల, తాను సిట్టింగ్ ఉన్న మల్కాజిగిరి స్థానాల్లో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. ఆ పార్టీ అబద్ధపు హామీలను ప్రజలు నమ్మకట్లేదనీ, ఫలితాల్లో అది స్పష్టంగా కనబడుతున్నదని చెప్పారు. రేవంత్‌రెడ్డి మాటలను సొంత మంత్రులు, నాయకులే వినడం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలుచేస్తే.. కాంగ్రెస్ మరింతగా రాష్ట్రాన్ని నాశనం చేస్తోందని విమర్శించారు. ఏడు నెలలుగా రేవంత్ రెడ్డి ప్రజలను వంచిస్తూనే ఉన్నారనీ, ఎన్నికల కోడ్ చూపి గ్యారెంటీలను అమలు చేయలేదని ఆరోపించారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సోనియాగాంధీని ఆహ్వానిస్తానంటూ ఆమె మెప్పుకోసం రేవంత్‌రెడ్డి పాకులాడుతున్నారని విమర్శించారు. ఫలితాలు వెల్లువడిన తెల్లారి నుంచే బ్యాంకర్లు రైతులకు ఫోన్లు చేసి రుణాలు చెల్లించాలనీ, లేదంటే రెన్యూవల్ చేయించుకోవాలని ఒత్తిడి తెస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. లేదంటే సిబిల్ స్కోర్ తగ్గిపోతుందంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. రైతు శ్రేయస్సుపై చిత్తశుద్ధి ఉంటే పంద్రాగస్టులోగా రుణమాఫీ చేయాలని సీఎంను డిమాండ్ చేశారు. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా బీజేపీ ఎంపీలు, పార్టీ శ్రేణులు, ప్రజలకు ఆయన ధన్యవాదులు తెలిపారు.

వచ్చే ఐద్రోజులు మోస్తరు నుంచి భారీ వర్షసూచన

తెలంగాణలో చురుగ్గా నైరుతి రుతుపవనాల విస్తరణ

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే ఐద్రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా విస్తరిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి రాష్ట్రంలోని మెదక్, భద్రాచలం మీదుగా వెళ్తున్నది. రాబోయే మూడు నాలుగు రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయి. తెలంగాణ, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం నెలకొని ఉంది. దీని ప్రభావం వల్ల పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు, పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. శని, ఆదివారాల్లో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో వర్షం కురిసే అవకాశముంది. సోమ, మంగళవారాల్లో నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షం పడొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలో రాబోయే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం, రాత్రి సమయాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, అక్కడక్కడా జల్లులు పడే అవకాశముంది.

పైశాచికత్వం !

- 8 మాసాలుగా దాడులతో గాజాలో నరమేధానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్

గాజా : శుక్రవారంతో గాజాపై ఇజ్రాయిల్ దాడులు మొదలై 8మాసాలు గడిచాయి. 2010లో గాజా సంక్షోభంపై పుస్తకం రాస్తూ ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ నోమ్‌చోమ్‌స్కీ రాసిన కొటేషన్ ఈనాటికీ సరిగ్గా సందర్భానికి అతికినట్లు సరిపోతుంది. "రాజకీయ ప్రయోజనాల కోసం పాలస్తీనియన్లకు అంతులేని నొప్పి, బాధ కలిగించడమనేది రాజ్యహింస, భయోత్పాతానికి మరో సుదీర్ఘ సిద్ధాంతం-వాస్తవానికి దాని మార్గదర్శక సూత్రం కూడా." అన్నది ఆ కొటేషన్. గత ఎనిమిది మాసాలుగా అంతులేని రీతిలో సాగుతున్న ఈ దాడులు పెను మానవ విషాదాన్ని, విధ్వంసాన్ని నమోదు చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ కూడా ప్రజానీకం ఇలాంటి దాడులను చూడలేదు. ఈ భూమండలంపైనే అత్యంత జనసాంద్రత కలిగిన గాజాలో విధ్వంసం సాగిన తీరు ఊహకు అందని రీతిలో వుంది. ఆ క్రూరత్వాన్ని, వారి కక్ష సాధింపును చూస్తుంటే మనస్సు చలించిపోతోంది. ఇప్పుడు గాజాను చూస్తుంటే శిధిలాలు, రాళ్ల రప్పలతో మట్టిదిబ్బల కుప్పగా మారింది. ఇళ్లు, పాఠశాలలు, ఆస్పత్రులు, దుకాణాలు, బజార్లు మసీదులు, గ్రంథాలయాలు, ఇలా ప్రజా జీవనానికి పనికివచ్చేవి ఏవి వుంటాయో అవన్నీ కూడా నేలమట్టమైపోయాయి. అసలు పాలస్తీనా ప్రజలకు, ఇజ్రాయిల్ ప్రజలకు మధ్య తలెత్తిన ఈ ఘర్షణను పరిష్కరించాలని ఎవరైనా అనుకుంటే ముందు వారు సమస్య మూలాల్లోకి వెళ్ళాల్సి వుంటుంది.

అలాగే ఈ ఘర్షణల చరిత్ర ఒకసారి తవ్వి తీస్తే కారణాలు కూడా కనబడతాయి. ఈ దాడులతో శూన్యం చోటు చేసుకోకుండా చూడడం చాలా ముఖ్యమని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదరిశ గుటెరస్ వ్యాఖ్యానించారు. 56ఏళ్ళుగా పాలస్తీనియన్లు ఈ ఆక్రమణల సమస్యను అనుభవిస్తున్నారు. ఊపిరాడని రీతిలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సెటిల్‌మెంట్ల రూపంలో వారి భూమి క్రమేపీ దూరమవుతోంది. హింస అట్టుడుకుతోంది. వారి ఆర్థిక వ్యవస్థ నలిగిపోతోంది. వారి ప్రజలు నిర్వాసితులవుతున్నారు. ఇంతలా ఆక్రమణలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సహజంగానే పాలస్తీనియన్లు ఎలాంటి అడ్డు ఆటంకం లేని రీతిలో స్వేచ్ఛను కోరుకుంటున్నారు. అచంచలమైన స్ఫూర్తితో వారు స్వేచ్ఛ కోసం పోరాడడం కూడా సహజమే.

77మంది మృతి

గత 24గంటల్లో 77మంది పాలస్తీనియన్లు మరణించారు. 221మంది గాయపడ్డారు. కాగా గాజాలో మొత్తంగా మృతుల సంఖ్య 36,731కి చేరగా గాయపడిన వారి సంఖ్య 83,530కి పెరిగింది. కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని ఒత్తిడి పెరుగుతున్నందున తాజా ప్రతిపాదనకు హమాస్ తన స్పందన తెలియచేయాలని ఈజిప్ట్, కతారీ మధ్యవర్తులు పేర్కొంటున్నారు. రోజుల తరబడి దాడులను ఎదుర్కొన్న అల్ అక్సా ఆస్పత్రి,ఎందుకు పనికి రాకుండా పోయిందని బోర్డర్స్ వితౌట్ డాక్టర్స్ తెలిపింది.

భూముల ధరల పెంపుపై ఉన్నత స్థాయి సమీక్ష

- త్వరలో మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భూముల ధరలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 143 రిజిస్ట్రేషన్ కార్యాలయాల నుంచి ఇప్పటికే సమాచారం సేకరించినట్టు తెలుస్తున్నది. పెంపుపై శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులు ఇదే అంశంపై ఆ శాఖ అధికారులతో సర్కార్ అంతర్గత సమీక్ష నిర్వహించినట్టు సమాచారం. రెండేండ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాల భూముల ధరలను పెంచింది. అయిబతే సర్కార్ నిర్ణయించిన ధరలు, బయట మార్కెట్‌లో ఉన్న భూముల ధరల మధ్య భారీ వ్యత్యాసం నెలకొంది. ఈ క్రమంలో వాటిని పెంచాలని కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు సంబంధించి మార్గదర్శకాలను ఇప్పటికే రిజిస్ట్రేషన్ల శాఖ రూపొందించింది. వాటికను గుణం గానే రాష్ట్రంలో త్వరలో భూముల ధరల పెంపు ఉంటుందని భావిస్తున్నారు.

ఇజ్రాయిల్ దాడులతో గాజాలో 80 శాతానికి నిరుద్యోగం

- ఐఎల్ఒ, పిసిబిఎస్ నివేదికలు

బీరుట్ : ఎనిమిది నెలల నుంచి జరుగుతున్న ఇజ్రాయిల్ దాడుల కారణంగా గాజాలో జిడిపి క్షీణించిందని, నిరుద్యోగం 80 శాతానికి చేరుకుందని అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐఎల్ఒ), పాలస్తీనా సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (పిసిబిఎస్) నివేదికలు తెలిపాయి. నిరుద్యోగిత రేటు గాజా స్ట్రిప్‌లో 79.1 శాతానికి, వెస్ట్‌బ్యాంక్‌లో 32 శాతానికి చేరుకుందని వెల్లడించాయి. ప్రజలు జీవనోపాధి, ఉద్యోగాలు కోల్పోయారని నివేదికలు తెలిపాయి. అలాగే, జిడిపి రేటు గాజాలో 83.5 శాతం, వెస్ట్‌బ్యాంక్‌లో 22.7 శాతం తగ్గింది. మొత్తంగా ఈ రెండు ప్రాంతాల్లో జిడిపి గత ఎనిమిది నెలల్లో సగటున 32.8 శాతం తగ్గింది. ఇజ్రాయిల్ చేస్తున్న భయంకరమైన యుద్ధం మానవ జీవితాలను బలితీసుకోవడమే కాకుండా.. జీవన పరిస్థితులను దారుణంగా మార్చిందని నివేదిక ఆవేదన వ్యక్తం చేసింది. ఆర్థిక కార్యక్రమాలు, జీవనోపాధులు విధ్వంసమయ్యాయని తెలిపాయి.

పీపీఎల్ కాపీరైట్ మ్యూజిక్ ఉల్లంఘిస్తే డీజే, పబ్లపై చట్టపరమైన చర్యలు

నవతెలంగాణ - హైదరాబాద్



భారతదేశంలో మ్యూజిక్ కాపీరైట్ సంస్థ అనగానే మనకు గుర్తుకు వచ్చేది పీపీఎల్. పీపీఎల్ అంటే ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ ఇండియా లిమిటెడ్ ఇంకా చెప్పాలంటే ఈ సంస్థ... క్రియేటర్స్ యొక్క మ్యూజిక్ పై హక్కుల్ని కాపాడేందుకు ఉద్దేశించబడింది మరియు సామూహిక హక్కుల నిర్వహణ సంస్థ. పీపీఎల్ యాజమాన్యంలో.. ఈ సంస్థ నియంత్రణలో ఉన్న కాపీరైట్ సంగీతాన్ని ఎవరైనా లైసెన్స్ తీసుకోకుండా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తే.. వారికే చట్టపరమైన చర్యలుంటాయి. ఇప్పటికే ఇందులో భాగంగా... హైదరాబాద్ లోని ఒక ప్రముఖ డీజే మరియు అనేక పబ్లపై పోలీసులకు ఫిర్యాదు చేసింది పీపీఎల్ సంస్థ. లైసెన్స్ లేకుండా కాపీరైట్ సంగీతాన్ని ఉపయోగిస్తున్నట్లు పీపీఎల్ కు ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది పీపీఎల్. పీపీఎల్ ఫిర్యాదులపై స్పందించిన పోలీసులు ఇప్పుడు హైదరాబాద్లోని కొన్ని ప్రసిద్ధ డీజేలు మరియు పబ్లకు సంబంధించిన కాపీరైట్ ఉల్లంఘన ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నారు. బాబిలోన్ కిచెన్ బార్ (డార్క్ హార్స్ హాస్పిటాలిటీ అండ్ ఈవెంట్స్ ఎల్ఎల్పి), అమ్నీసియా లాంజ్ మరియు ఇన్సోమ్నియా లాంజ్ (ఇండియన్ బూజింగ్ కంపెనీ) వంటి సంస్థలపై పోలీసులు ఎఫ్ఎస్ఐఆర్ లు నమోదు చేశారు. అయితే వారంతా హై ప్రొఫైల్ కలిగిన వారు అవ్వడంతో... పీపీఎల్ కు రాయల్టీలు చెల్లించడంలో విఫలమయ్యారు. దీంతో ఇప్పుడు చట్టపరమైన చర్యలకు అవకాశం ఏర్పడింది.భారతీయ కాపీరైట్ చట్టం ప్రకారం, కాపీరైట్ చట్టాలను అధిగమించిన, ఎలాంటి లైసెన్స్ తీసుకోకుండా కాపీరైట్ మ్యూజిక్ ను వాణిజ్యపరంగా ఉపయోగించుకున్నా.. అట్టి పాటల యజమానులకు పౌర మరియు క్రిమినల్ రక్షణలు రెండూ అందించబడతాయి. ఈ చట్టం ద్వారా పోలీసులు యజమానులకు సహాయం చేస్తారు. అయితే ఇప్పటికే మాటల పరంగా మరియు లిఖితపూర్వకంగా హెచ్చరికలు ఇచ్చినప్పటికీ, డీజే మరియు పబ్లు పీపీఎల్ నుండి అవసరమైన లైసెన్స్ లను పొందడంలో ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని, అనుమతి లేకుండా కాపీరైట్ చేయబడిన సౌండ్ రికార్డింగ్లను ఉపయోగించడం కొనసాగిస్తున్నాయని పీపీఎల్ యొక్క న్యాయవాది ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.

బీసీ గురుకుల జూనియర్ కాలేజీల సీట్ల భర్తీకి రెండో జాబితా విడుదల

- ఈనెల 14లోగా సంబంధిత కాలేజీలో రిపోర్ట్ చేయాలి : కార్యదర్శి బడుగు సైదులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన రెండో జాబితాను ఆన్ లైన్ httpsmjpabcwreis. cgg.gov.inýË అందుబాటులో ఉంచామని తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 21,920 సీట్లు అందుబా టులో ఉన్నాయనీ, అందులో మొదటి విడతలో 18,749 సీట్ల భర్తీ ప్రక్రియను ప్రారంభించగా, 10,562 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరారని తెలిపారు. మిగతా సీట్ల భర్తీకి రెండో జాబితాను వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచామనీ, విద్యార్థులకు కేటాయించిన కాలేజీల్లో ఈనెల 14 లోగా రిపోర్ట్ చేయాలని సూచించారు. ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులందరూ తమకు కేటాయించిన సీట్ల వివరాలు తమ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన సూచించారు.

ఉక్రెయిన్‌కు నాటో దళాలను పంపాలన్న

మాక్రాన్‌ను అడ్డుకున్న బైడెన్

పొలిటికో



ఉక్రెయిన్‌లో కీవ్ దళాలకు శిక్షణ ఇవ్వడానికి పాశ్చాత్య శిక్షకులను పంపాలని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేసిన ప్రతిపాదనను అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ నిరోధించినట్లు పొలిటికో పేర్కొంది. శుక్రవారం ప్రచురించిన ఒక కథనం ప్రకారం, ఉక్రెయిన్‌కు నాటో దళాలను పంపడం వల్ల కలిగే పర్యవసానాల గురించి బైడెన్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఉక్రెయిన్‌కు నాటో నిపుణులను పంపించే లక్ష్యంతో మాక్రాన్ పాశ్చాత్య దేశాల సంకీర్ణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని వార్తా సంస్థలు గతంలో అనేక కథనాలను ప్రచురించాయి.

ఈ విషయాన్ని పారిస్ అధికారికంగా ధృవీకరించలేదు. "ఇంకా తీసుకోవలసిన నిర్ణయాలపై" తాను వ్యాఖ్యానించనని మాక్రాన్ పేర్కొన్నాడు. అయినప్పటికీ, ఫ్రెంచ్ ప్రధాన మంత్రి గాబ్రియేల్ అట్టల్ ఉక్రెయిన్‌కు సైనిక శిక్షకులను పంపడంపై "నిషేధం" లేదని చెప్పాడు. ఫ్రెంచ్ శిక్షకులు ఇప్పటికే ఫ్రాన్స్‌లో, దాని పొరుగు దేశాల భూభాగంలో దాదాపు 10,000 మంది ఉక్రేనియన్ దళాలకు శిక్షణ ఇచ్చారని ఆయన అన్నాడు. బాల్టిక్ ప్రాంతంలోని లిథువేనియా, ఎస్టోనియా వంటి అనేక నాటో సభ్య దేశాలు ఈ ఆలోచనకు మద్దతునిచ్చాయి. ఉక్రెయిన్‌కు శిక్షకులను పంపడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. కొన్ని దేశాలు ఇప్పటికే ఉక్రెయిన్‌లో "సైనికులకు శిక్షణ ఇస్తున్నాయని" ఎస్టోనియన్ ప్రధాన మంత్రి కాజా కల్లాస్ పేర్కొన్నాడు. కానీ ప్రత్యేకంగా అవి ఏఏ దేశాలు అనే విషయాన్ని పేర్కొనలేదు. కీవ్ కూడా మాక్రాన్ ప్రణాళికను ధృవీకరించింది. ఫ్రెంచ్ శిక్షకులను ఉక్రేనియన్ శిక్షణా సౌకర్యాలను సందర్శించడానికి, ఉపయోగించడానికి, అనుమతించడానికి ఉక్రెయిన్ టాప్ కమాండర్ అలెగ్జాండర్ సిర్స్కీ ఇప్పటికే అన్ని పత్రాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నాడు. సీనియర్ ఉక్రేనియన్ చట్టసభ సభ్యుడు అలెక్సీ గోంచరెంకో కూడా ఫ్రెంచ్ సైనిక నిపుణుల మొదటి బృందం ఇప్పటికే దేశానికి చేరుకుందని పేర్కొన్నాడు.

ఉక్రెయిన్‌లోని విదేశీ సైనిక సిబ్బంది ఎక్కడి నుంచి వచ్చినప్పటికీ, వారు సైనికులు/ శిక్షకులు అనే దానితో సంబంధం లేకుండా దాడులకు చట్టబద్ధమైన లక్ష్యాలుగా పరిగణించబడతారని రష్యా పదేపదే హెచ్చరించింది. "వాస్తవం ఏమిటంటే, ఉక్రేనియన్ సైన్యానికి శిక్షణ ఇవ్వడంలో పాల్గొనే శిక్షకులకు ఎటువంటి ప్రత్యేక రక్షణలు ఉండవు. వారు ఫ్రెంచా, కాదా అనేది పట్టింపు ఉండదు" అని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈ వారం ప్రారంభంలో చెప్పాడు.

50శాతం పెరిగిన రష్యా చమురు ఆదాయం

బ్లూమ్‌బెర్గ్

ప్రపంచ సమాచారం



పాశ్చాత్య ఆంక్షలకు అనుగుణంగా దేశాన్ని నడపటంతో ముడిచమురు ధరలు పెరిగాయి. ఏడాది క్రితంతో పోలిస్తే రష్యా చమురు ఆదాయం గత నెలలో దాదాపు 50శాతం పెరిగిందని బ్లూమ్‌బెర్గ్ గురువారం రిపోర్ట్ చేసింది. అంతర్జాతీయ ఒత్తిడి, లోటు అంచనాలు ఉన్నప్పటికీ క్రూడ్ అమ్మకాల ద్వారా వచ్చే మాస్కో ఆదాయం పెరిగింది.

రష్యా ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ఆధారంగా తయారు చేసిన బ్లూమ్‌బెర్గ్ లెక్కల ప్రకారం మే నెలలో చమురు సంబంధిత పన్నులు 632.5 బిలియన్ రూబిళ్ల (7.1 బిలియన్ డాలర్ల)కు పెరిగాయి. మొత్తం చమురు, గ్యాస్ లాభాలు 39శాతం పెరిగి 793.7 బిలియన్ రూబిళ్ల (8.9 బిలియన్ డాలర్ల)కు చేరుకున్నాయని రష్యా ప్రధానంగా ఎగుమతి చేసే యురల్స్ క్రూడ్‌పై క్రమంగా పెరుగుతున్న ధరల డేటా చూపించింది.యురల్స్ బ్యారెల్ 74.98 డాలర్ల ధర ఆధారంగా మంత్రిత్వ శాఖ మే పన్నులను లెక్కించింది. ఇది ఏడాది క్రితం 58.63 డాలర్లు ఉండేది. రష్యన్ చమురుపై జి-7, యూరోపియన్ యూనియన్ ప్రవేశపెట్టిన ఆంక్షల కారణంగా బ్యారెల్‌కు 60 డాలర్ల ధర పరిమితి ఉన్నప్పటికీ, గ్లోబల్ బ్రెంట్ బెంచ్‌మార్క్‌లో యురల్స్ క్రూడ్‌కు ఇచ్చే డిస్కౌంట్ తగ్గింది. మాస్కో ఎగుమతి ఆదాయాలను తగ్గించడానికి డిసెంబర్ 2022లో ఆంక్షలు విధించబడ్డాయి. ఫిబ్రవరి 2023లో రష్యా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులపై ఇలాంటి పరిమితులు విధించబడ్డాయి.

ఈ ఆంక్షలకు ప్రతిస్పందనగా రష్యా తన ఇంధన ఎగుమతులను ఆసియాకు - ముఖ్యంగా భారతదేశం, చైనాలకు మార్చింది. ఇక్కడ రష్యా చమురు పశ్చిమ దేశాల ధరల పరిమితి కంటే ఎక్కువగా విక్రయించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఫెడరల్ బడ్జెట్‌కు చమురు, గ్యాస్ ఆదాయాలపై ప్రాథమిక నివేదికను మేలో విడుదల చేసింది. ఇది జనవరి, ఏప్రిల్ మధ్య ఇంధన ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం 11.68 బిలియన్ రూబిళ్లు (131.2 మిలియన్ డాలర్లు) పెరిగింది. 2023లోని అదే కాలంతో పోలిస్తే ఇది 50.1శాతం పెరిగింది..ఆర్థిక మంత్రిత్వ శాఖ సమాచారం ఆధారంగా ఇంధన లాభాలు పెరిగినప్పటికీ ఈ ఏడాది చమురు, గ్యాస్ ఆదాయాల అంచనాలను 11.5 ట్రిలియన్ రూబిళ్ల (129.2 బిలియన్ డాలర్ల) నుంచి 10.99 ట్రిలియన్ రూబిళ్ల (123.4 బిలియన్ డాలర్ల)కు తగ్గించాలని ప్రతిపాదించారు. రష్యా చమురు ఈ ఏడాది 71.30 డాలర్ల మునుపటి ప్రొజెక్షన్‌తో పోలిస్తే ఈ ఏడాది బ్యారెల్‌కు 65 డాలర్ల వద్ద వర్తకం చేస్తుందని అంచనా వేస్తున్నందున ఈ డౌన్‌వర్డ్ రివిజన్ అవసరం ఏర్పడింది.